ప్రజాశక్తి

ఆదివారం 30 నవంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం

రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

వార్త మెయిన్‌లో..

పారిశ్రామిక ప్రాంతాల్లో

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- ఆటోనగర్, మధురవాడ పార్కుల్లో బస్టాప్‌ల ఏర్పాటుకు చర్యలు
- డిఐఇపిసి సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పారిశ్రామిక ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిచ్చి చర్యలు తీసుకోవాలని, ఆటోనగర్, మధురవాడ ఇండస్ట్రియల్, ఐటి పార్కుల్లో పని చేసే కార్మికుల సౌకర్యార్థం బస్టాప్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డిఐఇపిసి) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. గతంలోని అజెండా అంశాలపై తీసుకున్న చర్యలపై జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నెలకొల్పిన పారిశ్రామిక ప్రాంతాల్లో తాగునీరు, రోడ్లు, పవర్ లైన్లు తదితర వసతులు కల్పించాలని, వాహనాల రద్దీ నియంత్రణకు పోలీసు శాఖ అధికారుల సహాయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. గాజువాక, ఆటోనగర్ వద్దగల రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్ఒబి) పనుల్లో వేగం పెంచాలని, జూన్ తొలివారం నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఆటోనగర్ బి, డి, బ్లాకుల్లో ప్రమాదకరంగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని చెప్పారు. కంచరపాలెం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో తాగునీటి వసతి కోసం ఐలా ఛైర్మన్ నివేదించగా తక్షణ చర్యలు తీసుకోవాలని జివిఎంసి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిఎంఇజిపిలో భాగంగా ఎక్కువ ప్రాజెక్టులు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని, కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనల మేరకు ఎలక్ట్రిక్ ఆటోలు ఇచ్చే అంశంపై యువతలో ప్రచారం కల్పించాలని, స్వయం మిగతా 2లో..

నేరాల అదుపునకు పటిష్ట చర్యలు : సిపి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విశాఖలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడుతున్నట్టు నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. శనివారం నగరంలో ఉన్నత స్థాయి నెలవారీ సమీక్షా సమావేశాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎడిసిపిల స్థాయి నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారుల వరకూ జరిగిన ఈ సమావేశంలో ప్రతి పోలీస్ స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా తెలుసుకున్నారు. పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. రౌడీ షీటర్లు, ఎన్‌డిపిఎస్ రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ మిగతా 2లో..

తుపాన్‌తో వరి రైతుల్లో ఆందోళన

వార్త 5లో..

కెజిహెచ్ కార్డియాలజీ బ్లాక్‌లో అగ్నిప్రమాదం

వార్త మెయిన్‌లో...

నేవీ డే సన్నాహక ఉత్సవంలో పవన్

వార్త మెయిన్‌లో...

స్వదేశాగమన శుభాకాంక్షలు

శ్రీ పాలకుర్తి సురేష్‌కుమార్ M.A.,
LIC సంస్థ తరపున
ఎడ్యుకేషనల్ సెమినార్‌కు వియత్నం (ఆసియా)
వెళ్లి తమ విదేశీ పర్యటనను దిగ్విజయముగా
పూర్తి చేసుకుని స్వదేవానికి తేది: 30-11-2025న
వి.మాడుగుల తిరిగి వస్తున్న శుభసందర్భంగా
ఇవేమా హృదయపూర్వక స్వాగత సుమాంజలులు

పాతరపల్లి ఆంజనేయులు ZM LIC Agent, వి.మాడుగుల	కొట్యాడ రఘుకుమార్ LIC Agent, కె.జె.పురం
కాళ్ళ అప్పారావు MDRT, కె.జె.పురం	బొబ్బిలి సంతోష్‌కుమార్ LIC Agent, సత్యవరం
సామిరెడ్డి కొండలరావు DM LIC Agent, గున్నెంపూడి	సానబోయిన చెల్లారావు LIC Agent, చోడవరం
ఇంటి శైలజ LIC Agent, మునగపాక	కొర్ని శ్రీనువాసు LIC Staff, వి.మాడుగుల
కొట్యాడ మల్లిఖార్జునరావు LIC Agent, విశాఖపట్నం	బుద్ద శ్రీనువాసరావు LIC Agent, వి.మాడుగుల
లక్కిడపు సుందరావు (రాజు) LIC Agent, వి.మాడుగుల	జాగాని సాయి కృష్ణార్జున LIC Agent, వి.మాడుగుల
గోన్నాబత్తుల శ్రీనువాసరావు BM LIC Agent, వి.మాడుగుల	దాడి అవినాష్ LIC Agent, వి.మాడుగుల
బొట్టా అప్పలనాయుడు LIC Agent, తురుకలపూడి	మేలిపాక కృపా సౌజన్య LIC Agent, సత్యవరం
సింబోతు సత్యారావు LIC Agent, తట్టబంద	వేపాడ లార్డుబాలు LIC Agent, సత్యవరం
తాటికొండ బంగారునాయుడు LIC Agent, ఒమ్మలి	ఒమ్మలి శివలోకేష్‌కుమార్ LIC Agent, సత్యవరం
శ్రీనాధు కృష్ణ LIC Agent, కొటపాడు	బోనంగి నాగలక్ష్మి LIC Agent, వి.మాడుగుల
మిస్కా గంగారాజు LIC Agent, వి.మాడుగుల	శ్రీనాధు జాగృతి LIC Agent, వి.మాడుగుల
పసగాడ వెంకటరావు LIC Agent, అనకాపల్లి	పుట్టా శ్రావణి LIC Agent, విశాఖపట్నం
ఎస్.వి.ఆర్.జి. ధనుంజయ్ LIC Agent, చినపాచిలి	గెంజి వరలక్ష్మి LIC Agent, ఎం.కోడూరు
శెట్టి బాల వికాస్ LIC Agent, చోడవరం	మద్ది జితేంద్ర గుప్త LIC Agent, జోలాపుట్

వి.మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

శ్రీమతి & శ్రీ
దాసరి సుభద్రనారాయ్యమ్మ-సత్యనారాయణరావు దంపతులు
జనరల్ ఫోర్‌మెన్, Dept. L.M.M.M.
37 సంత్సరాలు ఉద్యోగ నిర్వహణలో విశిష్ట సేవలు అందించి అందరి మన్ననలు పొంది మాకు మంచి భవిష్యత్తు ఇచ్చి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
మీ భావి జీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ...

పెద్ద కుమార్తె : M.సాయి కీర్తి
B.Tech (CSC)
పెద్ద అల్లుడు : M.ఉత్తమ్ నాగ్
Masters Bits Pilani
Designation: Devops Engineer
Swissom Switzerland

చిన్న కుమార్తె : S.శ్రీరమ
B.Tech (Mech.) JNTU, Kakinada
చిన్న అల్లుడు : S.వెంకట రాజా అనూప్
B.Tech EEE
Venkateswara University, Tirupati
Senior Software Engineer, Wipro

విఎంఆర్‌డిఎ పాలక మండలి సమావేశంలో పాల్గొన్న ప్రణవ్‌గోపాల్, తేజ్ భరత్ తదితరులు

పర్యాటక ప్రాంతాల్లో ప్రవేశాలకు ఇంటిగ్రేటెడ్ కార్డు

విఎంఆర్‌డిఎ సమావేశంలో నిర్ణయం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విఎంఆర్‌డిఎకు చెందిన పలు పర్యాటక ప్రాంతాలను సందర్శకులకు మరింత చేరువ చేసేందుకు కొత్తగా ఇంటిగ్రేటెడ్ కార్డును ప్రవేశపెడుతున్నామని విఎంఆర్‌డిఎ ఛైర్మన్ ఎంవి.ప్రణవ్ గోపాల్, కమిషనర్ తేజ్ భరత్ తెలిపారు. శనివారం ఉదయం విఎంఆర్‌డిఎ సమావేశ మందిరంలో ప్రణవ్ గోపాల్ అధ్యక్షతన జరిగిన అథారిటీ సమావేశంలో వారిద్దరూ ప్రత్యక్షంగా పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్, ఎపిఇపిడిసిఎల్ సిఎండి పృధ్వీతేజ్ తదితరులు వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు.

మొదటి పేజీ తరువాయి..

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

ఉపాధి పొందేందుకు దోహదపడాలని పరిశ్రమల శాఖ అధికారులకు సూచించారు. ఇప్పటికే భూ కేటాయింపులు జరిగిన ప్రాంతాల్లో ఆరు నెలలలోపు పరిశ్రమలు నెలకొల్పాలని, లేదంటే నోటీసులు జారీ చేయాలని ఎపిఐఐసి అధికారులను ఆదేశించారు. పిఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నానో పార్కు, ఎంఎస్ఎంసి పార్కుల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలని, ఇటీవల సినర్జీస్ కంపెనీలో అనుకోని కారణాల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన బాధితులకు ఎంఎస్ఎంఇ పార్కుల్లో ఉపాధి కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం ఆదిశేషు, ఎపిఐఐసి జెడ్ఎం సింహాచలం, ఐలా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఇతర విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేరాల అదుపునకు పటిష్ట చర్యలు : సిపి

సబ్‌స్టాన్సెస్ (ఎన్‌డిపిఎస్) కేసులను సమీక్షించి నగరం గుండా ఎట్టి పరిస్థితుల్లో వాటి రవాణా జరగకుండా చూడాలన్నారు. గంజాయి వినియోగం, అమ్మకాలను పూర్తిగా అదుపు చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారం, కన్విక్షన్ రేటు పెంపుపై దృష్టి సారించాలన్నారు. మహిళా భద్రతకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలన్నారు. నగరంలో అసాంఘిక కార్యకలాపాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయడానికి, నిర్మానుష్య ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలలో విజిబుల్ పోలీసింగ్, పికెట్, డెకాయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారదర్శకత, బాధ్యతాయుతమైన విధులు మంచి పేరు తెచ్చిపెడతాయన్నారు. విధులలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు, అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో డిసిపిలు మణికంఠ చందోలు, డి.మేరీ ప్రశాంతి, లతా మాధురి పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలతో అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు

సామాజిక సేవలో 'మాటా'

- ఘనంగా ఐడల్ గాంధర్వ అవార్డులు ప్రదానం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : సమాజానికి సేవ చేయాలన్న సంప్రదాయాన్ని పాటిస్తూ అమెరికా తెలుగు సంఘం (మాటా) 'మాటా సేవా డేస్' పేరుతో ప్రతి ఏటా చేపడుతున్న కార్యక్రమాలు ఈసారి విశాఖపట్నంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. మాతృభూమిని మరువకుండా ప్రవాసాంధ్రులు అక్కడ, ఇక్కడ అందిస్తున్న సేవలలో మాటా కార్యక్రమాలు అద్భుతమైన పాత్ర పోషిస్తున్నాయి. మాటా సేవా డేస్ కార్యక్రమంలో భాగంగా శనివారం విశాఖపట్నంలో ఐడల్ గాంధర్వ అవార్డ్స్ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. డాబా గార్డెన్స్ దగ్గర ఉన్న అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఈ వేడుక జరిగింది. ఈ అవార్డుల ప్రధానోత్సవంతో పాటుగా, ఆహ్లాదకరమైన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి శ్రీనివాస్ గనగోని, ప్రదీప్ సామాల, కిరణ్ దుడ్డగి, ప్రవీణ్ గూడూరు, శ్రీధర్ గూడాల, రామ్మోహన్ చిన్నాల, దాము గేదెల, మల్లిక్ బొల్లా వంటి ప్రముఖులు స్పాన్సర్లుగా వ్యవహరించారు. ఈ సేవా డేస్ కార్యక్రమంలో భాగంగా 26న విశాఖపట్నంలో మానసిక వికలాంగులకు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాటా లీడర్ షిప్ ఆధ్వర్యంలో జనవరి 9న హైదరాబాదులోని రవీంద్రభారతి వేదికగా మాటా సేవా డేస్ గ్రాండ్ ఫినాలే నిర్వహించనున్నారు.

నేడు గురజాడ వర్ధంతి సభ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : తెలుగు జాతి గర్వించదగ్గ యుగకర్త, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు వర్ధంతి సభ ఈ నెల 30న మధ్యాహ్నం 3.30 గంటలకు గురజాడ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్ సమీపానగల అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరుగనుంది. ఈ మేరకు వేదిక కార్యదర్శి దండు నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమాజాన్ని మేల్కొలిపిన గురజాడ ఆశయాలను, ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లటానికి గురజాడ సాంస్కృతిక వేదిక కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆ మహకవిని స్మరించుకుంటూ ఆదివారం తలపెట్టిన వర్ధంతి సభలో ముఖ్య వక్తలుగా ఉత్తరాంధ్ర మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ, అల్లూరి విజ్ఞాన కేంద్రం బాధ్యులు విఎస్.పద్మనాభరాజు, జిఎస్.రాజేశ్వరరావు, ప్రముఖ రంగస్థల దర్శకులు బొట్టా వేణుగోపాలరావు, నాగా ఎడిటింగ్ స్టూడియో ఫౌండర్ నాగ చైతన్య పాల్గొననున్నారని వెల్లడించారు.

కూటమి పాలనలో కెజిహెచ్‌లో వరుస ప్రమాదాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కూటమి ప్రభుత్వ పాలనలో కెజిహెచ్‌లో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, వైసిపి దక్షిణ ఇన్‌ఛార్జి వాసుపల్లి గణేష్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో విమర్శించారు. ఇది వరకు 2024లో ఒక ప్రమాదం జరిగిందని, తాజాగా మరొక ప్రమాదం జరిగిందని తెలిపారు. శనివారంనాటి ప్రమాదం రాత్రి పూట జరిగి ఉంటే పెద్ద నష్టమే వాటిల్లేదని అన్నారు.

డేటా సెంటర్ల హడావుడి !

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

'ప్రజలకు అవసరాలు తీర్చేదానికంటే వారు ఏం కోరుకోవడం లేదో వాటిని మాత్రం పక్కా ప్రణాళికతో పాలక పార్టీలు, పాలకవర్గాలు ప్రచారాన్ని లంకించుకుంటాయి..' విశాఖలో ఇప్పుడిదే జరుగుతోంది. ప్రజల మౌలిక అవసరాలు, ఉపాధి డిమాండ్లు, గృహ నిర్మాణాల సమస్యలు, అధిక ధరలతో సతమతమయ్యే అంశాలు అనేకం ఉన్నప్పటికీ 'మార్కెట్ విస్తరణ' పేరుతో కార్పొరేట్ల ప్రవేశానికి దారులు తెరిచేందుకు రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని 'కూటమి' ప్రభుత్వం విధానాన్ని తీసుకుంది. 'డేటా సెంటర్ల' ఏర్పాటే అందుకు తాజా ఉదాహరణ. వీటి ఏర్పాటుతో లాభం ఎవరికి? నష్టాలు ఎవరికి అన్న చర్చ ఓ వైపు ప్రజానీకం, మేధావుల్లో సాగుతోంది. సిఐఐ సదస్సుల్లో బడా పెట్టుబడిదారులు విశాఖను ఎంచుకున్నట్టు, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.లక్షల కోట్లు పెట్టుబడులు పెడతారంటూ ఊదరగొడుతున్నారు. తాజాగా డేటా సెంటర్లు విశాఖకు వచ్చేస్తున్నాయంటూ ప్రచారాన్ని అందుకున్నారు.

మేలు జరిగేనా?

విశాఖ నగరం, చుట్టూ పరిసర ప్రాంతాలన్నీ మరో నాలుగేళ్లలో 'డేటా సెంటర్ల' స్థాపనతో పెద్ద హబ్‌గా మారుతుందని పలు బడా కంపెనీలు అందుకోసం క్యూ కట్టాయని రాష్ట్ర ప్రభుత్వం పనిగట్టుకుని ప్రచారం చేపట్టడం తెలిసిందే. విశాఖ జిల్లా ఆనందపురం మండలం తర్లువాడలో 300 ఎకరాల్లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయి. చినముషిడివాడ, అడవివరంలో చెరో వందేసి ఎకరాలు ఈ డేటా సెంటర్ కోసం ప్రభుత్వం కేటాయించింది. మరోవైపు రిలయెన్స్ సంస్థ డిజిటల్ కనెక్షన్స్‌తో కలిసి జాయింట్ వెంచర్‌లో 1000 మెగావాట్ల సామర్థ్యంగల డేటా సెంటర్‌ను విశాఖలో 400 ఎకరాల్లో ఏర్పాటు చేసేదిశగా కదులుతున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. ఇది 2030 నాటికి అందుబాటులోకి రాబోతుందని సిఐఐ విశాఖ భాగస్వామ్య సదస్సులో దీనికి అంకురార్పణ జరిగినట్లు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. రిలయెన్స్ రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో ఇది చేపడుతున్నట్లు

పేర్కొంటున్నారు. మరో అంతర్జాతీయ సంస్థ బ్రూక్‌ఫీల్డ్ రూ.1.10 లక్షల కోట్లతో విశాఖలో డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. సిఫీ టెక్నాలజీస్ కూడా రూ.16 వేల కోట్లతో డేటా సెంటర్ కాంప్లెక్స్ నిర్మాణం చేసేందుకు ఇటీవలే భూమి పూజ నిర్వహించింది. హైపర్ స్కేల్ డేటా సెంటర్ 1000 మెగావాట్ల డేటా సెంటర్‌ను రిలయెన్స్ డిజిటల్ కనెక్షన్స్‌తో ఏర్పాటు చేయాలనే ఒప్పందం చేసుకుంది. ఇలా చెప్పుకుంటే 3 వేల నుంచి 6 వేల మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లను విశాఖలో ఏర్పాటు చేసేందుకు యత్నాలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. 2006 - 2011 మధ్యకాలంలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో థర్మల్ పవర్ ప్లాంట్‌ల ఏర్పాటు, తీరం చుట్టూ ఫార్మా కంపెనీల స్థాపనకు ప్రభుత్వాలు కదిలాయి. దీంతో ఉత్తరాంధ్ర వణికిపోయింది. ఈ చర్యలను ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించింది. తాజాగా రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం 'డేటా సెంటర్ల'తో ముందుకెళ్తోంది. ఇది ప్రమాదమని, నీరు, కరెంట్ ప్రజలకు కరువై పర్యావరణానికి నష్టమన్న వాదనలను మేధావులు వినిపిస్తున్నా చంద్రబాబు పట్టించుకోవడం లేదు.

ప్రజలకు ఏం కావాలి?

పెందుర్తి గుర్రంపాలెంలోని మానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేస్తే వందల సంఖ్యలో ఉపాధి లభించొచ్చు. మెట్రో రైలు పనులు లేదా లైట్ మెట్రో ప్రారంభమైనా, రైల్వే జోన్‌కు గజిట్ వస్తే దక్షిణ కోస్తా రైల్వే కార్యకలాపాలు మొదలై నిరుద్యోగులకు కాస్త పనైనా దొరకొచ్చు. ఈ దిశగా ప్రకటనలే తప్ప ఆచరణలో ఒక్క అడుగూ ముందుకు పడడం లేదు. మరోవైపు వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చాపకింద నీరులా సాగిస్తూ వేల సంఖ్యలో వర్కర్లను స్టీల్ యాజమాన్యం తొలగించడంతో ఈ ప్రాంతంలో పెద్దఎత్తున కొనుగోలు శక్తి క్షీణిస్తున్న పరిస్థితులు దాపురించాయి. వీటన్నింటినీ విస్మరించి తాజాగా డేటా సెంటర్ల హడావుడిని ప్రభుత్వం ముమ్మరం చేసింది.

అట్టహాసంగా లాడియ జ్యూయలరీ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ద్వారకా నగర్‌లో లాడియ డైమండ్ జ్యూయలరీ శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. ప్రముఖ సినీనటి సంయుక్త మీనన్‌తో కలిసి లాడియ జ్యూయలరీ డైరెక్టర్ అఖిల్ వేములూరి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ప్రీ లాంచ్ ఈవెంట్‌లో సంయుక్త మీనన్ ఫొటోలకు పోజులిచ్చి సందడి చేశారు. అనంతరం అఖిల్ వేములూరి మీడియాతో మాట్లాడుతూ భారతదేశం వజ్రాల ల్యాబ్ - గ్రోన్ వజ్రాల రంగంలో గణనీయమైన పురోగతిని సాధించిందన్నారు. ఈ రంగంలో వినూత్న ఆలోచనలతో విభిన్న ఆవిష్కరణలకు లాడియ కట్టుబడి ఉందన్నారు. సహజ వనరుల నివారణ, హానికరమైన మైనింగ్

ఆభరణాల ప్రదర్శనలో నటి సంయుక్త మీనన్

పద్ధతులను తగ్గించడం ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రత్యేకత అని తెలిపారు. లాడియ ల్యాబ్‌లో రూపుదిద్దుకునే వజ్రాభరణాలు కచ్చితమైన నాణ్యతా ప్రమాణాలతో తయారు చేయబడతాయని చెప్పారు. ఇక్కడ నెక్లెస్లు, బ్యాంగిల్స్, పెండెంట్లు, కంకణాలు, చెవిపోగులు, ఝుమ్కాస్, ఉంగరాలు ప్రత్యేకమైన ల్యాబ్‌లో పోల్కిస్, కస్టమైజేషన్-మేక్ యూరోన్ డిజైన్లలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. శనివారం నుంచి డిసెంబర్ 14 వరకు వజ్రాలు, మేకింగ్ ఛార్జీలపై 15 శాతం తగ్గింపును ప్రకటించారు. నటి సంయుక్త మీనన్ మాట్లాడుతూ మహిళలు మెచ్చే వివిధ డిజైన్లతో కూడిన డైమండ్ జ్యూయలరీ లాడియలో అందుబాటు ధరలో లభిస్తాయన్నారు. విశాఖతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. అఖిల్ వేమూలూరి సతీమణి సాత్విక ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మాతృ మరణాలు జరగకుండా చూడాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రసవ సమయంలో మాతృ మరణాలు జరగకుండా చూడవలసిన బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేందిర ప్రసాద్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధ్యక్షతన మాతృ మరణాలపై డిస్ట్రిక్ట్ మెటర్నిటీ డెత్ సర్వేలేన్స్, రెస్పాన్స్ కమిటీ సమీక్షా సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్‌లో జరిగిన రెండు మాతృ మరణాలపై సమీక్ష జరిపారు. కణితి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఒక మాతృ మరణం, నక్కవానిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం పరిధిలో మరొకటి జరిగాయన్నారు.

మెనింజైటిస్ నిర్మూలనే లక్ష్యం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మెనింజైటిస్ (బ్రెయిన్ ఫీవర్) మహమ్మారిని ఎదుర్కోవడానికి టీకాలు అత్యంత శక్తివంతమైన ఆయుధాలని నెస్ట్ చిల్డ్రెన్ క్లినిక్ పీడియాట్రీషియన్ డాక్టర్ డివి.ప్రియాంక శనివారం స్పష్టం చేశారు. మెనింజైటిస్ అవేర్‌నెస్ ఇనిషియేటివ్ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు, ఆరోగ్యం టీకాపై ఆధారపడి ఉందన్నారు. మెనింజైటిస్ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 25 లక్షల కేసులకు కారణమవుతోందన్నారు.

మహారాజు శ్రీ విజయనగరం
1ST ADDITIONAL CIVIL JUDGE
(JUNIOR DIVISION)
O.S: 194/2023

Between:-
karnataka bank ......వాది
And:
Mungi Venkata Ramana & another
......ప్రతివాదులు

SUIT SUMMO

To,
D-2: Sri Gummadi Sai Kiran,
S/o Narayana Rao,
R/o Flat No. G1,
Venkata Padma Vihar,
Kurmanna palem, Visakhapatnam.

పైవాది తనకు రావలసిన బాకీ సొమ్మును రాబెట్టుకునే నిమిత్తం పైనెంబర్ పై కోర్టులో దాఖలు చేసి యుంటిరి. సదరు పైనెంబర్ గల దావా **తేదీ 01-12-2025 నాటికి ఉన్నది.** కావున ఆదినమున మీరు గానీ.. మీతరపున వకీలు గారు గానీ **ఉ॥ గం॥ 10-30 ని॥ లకు** పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీ పరోక్షమందు శ్రీ కోర్టు వారు విచారించి తగిన తీర్పు కోరు వారు తెలుపుదురు.

P. V. GANESH
ADVOCATE FOR PLAINTIFF,
1st STREET, KOTHAGRAHARAM,
VIZIANAGARAM, CELL: 9848438506.

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 10/19 O.S. 138/15
Between
Ruttala Demudu ...DHR
and
Bonthu Venkata Ramana ...JDR

వేలం ప్రకటన

పై నెంబరు అమలు బాకీ వగైరాలను రాబట్టే నిమిత్తం JDR తాలూకా ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిని వేలం కోరి అమలు దాఖలు చేయగా శ్రీ కోర్టువారు సదరు షెడ్యూలు ఆస్థి వేలం నిమిత్తం తేది.**19-12-2025**న వేలం వేయుటకు గాను వాయిదా వేసియున్నారు. కావున సదరు వేలంలో పాల్గొని పాడుకోదలచిన వారు తేది.**19-12-2025**న ఉదయం గం.10-30 ని॥లకు పైన తెలిపిన కోర్టులో హాజరు అయి వేలంలో పాల్గొని పాడుకొనవలయును.

షెడ్యూలు

Visakhapatnam District, Kotavuratla Sub-Registry, Narsipatnam Mandal, Dharmasagaram Revenue in S.No.99 Ex. Ac. 0-15 cents Bounded by : East: R&B Road, South: Dray Land of Makireddy Bennayya, West: Dray Land of Bheemireddy Yerramma, North: Dray Land of Bheemireddy Yerramma and others.

మార్కెట్ విలువ : రూ. 1,12,500/-
Deeree Holder విలువ : 5,50,000/-
అమీను విలువ : 10,00,000/-
JDR విలువ ఏమియూ దాఖలు చేయలేదు.

K. APPALA NAIDU, Advocate
Near Polytechnic College,
Ayyannapalem, Gundupala Post.
Narsipatnam - 531 118
Visakhapatnam Dist. Cell: 9849464361
నర్సీపట్నం, తే: **29-11-2025**

అపరాల విత్తనాలు సిద్ధం

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో అపరాల సాగుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.వెంకటాచలం తెలిపారు. రాగులు 10 క్వింటాళ్లు, మినుములు 10 క్వింటాళ్లు, పెసలు 5 క్వింటాళ్లు, వేరుశనగ 15 క్వింటాళ్లు సిద్ధంగా ఉన్నాయని, రైతు సేవా కేంద్రాల్లో రైతులు ఆధార్ కార్డు పట్టుకెళ్లి తీసుకోవాలని సూచించారు.

చెట్టు కొమ్మల తొలగింపు

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు పరిధి ఆపరేషన్ కాలనీలో ప్రమాదకరంగా ఉన్న చెట్టును జివిఎంసి సిబ్బంది తొలగించారు. ఆపరేషన్ కాలనీలో ఒక పెద్ద వృక్షం నివాసాల మధ్య ఉంది. ఎప్పుడు గాలి, వానలు ఏ కొమ్మ విరిగి నివాసాలపై పడుతుందోననే ఆందోళనతో జీవించేవారు. స్థానిక వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావును స్థానికులు కలసి సమస్యను వివరించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దృష్టికి సన్యాసిరావు తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడారు. టిడిపి వార్డు అధ్యక్ష, కార్యదర్శులు ఏడువాక సన్యాసిరావు, తురకపూడి బాలస్వామి పర్యవేక్షణలో ఆ చెట్టు కొమ్మలను తొలగించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఇంజినీరింగ్, స్థానిక ఎలక్ట్రికల్ సిబ్బంది, టిడిపి నాయకులు కర్రి మణి పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు అయిన విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం, డోర్ నెం.1-47-155 కాపురస్తులు ఉప్పల ఈశ్వరరావు గారి కుమారుడు ఉప్పల గురు వెంకట ఆది సత్య సాయిరాం గారు యిచ్చిన భోగట్టా ప్రకారం, యీ దిగువ షెడ్యూలు దాఖల స్థిరాస్థిని, సదరాస్థికి హక్కు, అనుభవదారురాలైన, విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం, శ్రీ నగర్, డోర్ నెం. 1-49-159/1 కాపురస్తురాలు సారిక లేటు సూర్య నారాయణ గారి భార్య శ్రీమతి సారిక అప్పలనర్సమ్మ గారి వద్దనుండి కొనుగోలు చేయదలచి యున్నారు, గాన సదరు వ్యవహారము పై గాని, షెడ్యూలు దాఖలా స్థిరాస్థి విషయమై గాని, ఎవరికైన ఎట్టి ఆక్షేపణలు, అభ్యంతరములు, క్లయిములు, అగ్రిమెంట్లు, జప్తులు, పురోణీలు, తనఖాలు, లీజులు, హామీలు వగైరా అన్యాక్రాంతములు ఏమయిన ఉన్నచో, ఈ నోటీసు తేది లగాయితూ, వారం దినములులోగ, సరియైన సాక్ష్యాధారములతో, వ్రాత పూర్వకముగా యీ క్రింది పేర్కొన్న చిరునామాకు తెలియజేయవలెను, అట్లు కాని యెడల షెడ్యూలు దాఖలా ఆస్థి, నిర్వివాదమైనది గాను, అటు పిమ్మట వచ్చిన ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బందింపజాలవనియు మరియు చెల్లనేరవనియు భావించి, నా క్లయింటు, సదరు సారిక అప్పలనర్సమ్మ గారితో తదుపరి వ్యవహారమును కొనసాగించుకొని, క్రయ చీటి పొందుదురు.

షెడ్యూలు ఆస్థి వివరం: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, తగరపువలస గ్రామం, వార్డు నెం.1, బ్లాక్ నెం.49, సర్వే నెం.45-1 రులో గల 108 చ॥గ॥లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం మరియు అందు 1944 చ॥అ॥లు విస్తీర్ణం గల స్థలంలో నిర్మితమైన డోర్ నెం.1-49-159/1 కలిగిన గ్రౌండు మరియు ఫస్టు ఫ్లోరు గల ఆర్.సి.సి డాబా ఇల్లుకి హద్దులు, కొలతలు:

తూర్పు: శివకోటి సతీష్, పార్వతి గారి డాబా ఇల్లు
దక్షిణం: మున్సిపల్ సి.సి రోడ్డు
పడమర: పందిరి పార్వతి గారి డాబా ఇల్లు
ఉత్తరం : మున్సిపల్ సి.సి రోడ్డు

Y.R.S PRAKASA RAO
Advocate, GF-15,
Hemalatha Towers,
Opp: District Court,
Visakhapatnam-20
Cell No.98496 65898

Visakhapatnam
Date: 29-12-2025

కెజిబివిల్లో ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి -యంత్రాంగం

పద్మనాభం : మండలంలోని కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని కస్తుర్బాగాంధీ బాలిక విద్యాలయం (కెజిబివి)లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటు చేశారు. విద్యతో పాటు విద్యార్థులకు నైపుణ్య విద్యను అందించేందుకు కెజిబివిలో గత సంవత్సరం నుంచి జామ్, కేక్ తయారీ తదితర 45 ఆహార పదార్థాల తయారీ గురించి పిల్లలకు శిక్షణ ఇస్తున్నారు. దీనిలో భాగంగా పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ ఏర్పాటుచేశారు. ఎండిఎం ఇన్‌ఛార్జి పొట్నూరు మురళీమోహన్, ఎంఇఒ సి.బాబూలాల్, డిసిఇవి సెక్రటరీ కృష్ణకుమార్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. హెల్తీ వెజిటబుల్ గింజలతో విద్యార్థులు తయారుచేసిన స్నాక్స్, హెల్దీ పానీయాలు, చిరుధాన్యాలతో తయారుచేసిన తినుబండారాల స్టాల్స్‌ను అతిథులు పరిశీలించి రుచి చూశారు. ఉప్పు, పంచదార, నూనె, ఎర్ర మాంసం, పాలిష్ రైస్‌ను తీసుకోకుండా ఉంటే ఆరోగ్యం, ఆయు: ప్రమాణం పెరుగుతుందని అతిథులు చెప్పారు. పాఠశాల ప్రిన్సిపల్ కె.గ్రేస్‌లిల్లీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫుడ్ స్టాల్‌ను పరిశీలిస్తున్న అతిథులు

ఆనందపురం: మండలంలోని నేల్తేరు కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఆయిల్ లేకుండా, సాల్టు, సుగరు తక్కువగా వాడి, పుష్కలంగా విటమిన్స్, మినరల్స్ ఇతర న్యూట్రిషియన్స్ ఉండేలా ఆహారాన్ని తయారుచేసి తీసుకోవడం ద్వారా ఆరోగ్యం బాగుంటుందని అతిథులు ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, ఎంఇఒలు జోగేంద్రనాథ్, గంగరాజు వివరించారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ కో-ఆర్డినేటర్ మురళీమోహనరావు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ బగ్గం నాగమణి, స్కూల్ కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ మంగ అప్పన్న, సభ్యులు దేవుడుబాబు, బంగారు రాజు పాల్గొన్నారు.

ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలు

బస్తాలతో ధాన్యం సిద్ధం చేస్తున్న రైతులు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి -పద్మనాభం : మండలంలోని పలు గ్రామాల్లో ఆర్‌బికెల ద్వారా ధాన్యం కొనుగోలును అధికారులు ప్రారంభించారు. 'ధాన్యం కొనుగోలు కేంద్రాలేవీ?' శీర్షికన ప్రజాశక్తిలో ఈ నెల 27వ తేదీన ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. ఆర్‌బికె కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి మిల్లర్లకు అప్పగిస్తున్నారు. కొనుగోలు కేంద్రాలపై మండల వ్యవసాయాధికారి బి.వెంకటచలాన్ని సంప్రదించగా మూడు రోజులుగా రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి మండలంలోని పాండ్రంగి, ఆనందపురం మండలంలోని శొంఠ్యాం, బాకురపాలెం గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లర్లకు అప్పగిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు పొట్నూరు, అనంతవరం, మద్ది, గంధవరం, విలాస్‌ఖాన్‌పాలెం గ్రామాల రైతుల నుంచి 180 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేశామని చెప్పారు.

విద్య, వైద్యాన్ని వ్యాపారం చేయెుద్దు

కోటి సంతకాల సేకరణలో వైసిపి నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యాన శనివారం పలుచోట్ల సంతకాల సేకరణ చేపట్టారు.

విశాఖ కలెక్టరేట్ : విద్య, వైద్యాన్ని ప్రైవేటుపరం చేయెుద్దని వైసిపి విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు అన్నారు. శనివారం వైసిపి జిల్లా యువజన విభాగం ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్ పాల్గొన్నారు.

అనకాపల్లి : వైయస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్మించాలని గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక దేవుని గుమ్మం వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సుంకర వెంకటేశ్వరరావు, రాపేటి సునీల్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ జరిగింది. కార్యక్రమంలో ఆడారి బుచ్చి రాము,రాపేటి మహా లక్ష్మీ నాయుడు, బుద్ధ జగన్, పెతకంశెట్టి గోపి, కాండ్రేగుల వెంకట సాంబ శివ, వైసిపి పట్టణ కార్యదర్శి వాసుపల్లి తాతయ్యులు పాల్గొన్నారు.

సీతమ్మధార : జివిఎంసి 24 వార్డు పరిధి ఆక్సిజన్ టవర్స్ వద్ద వైసిపి ఎస్ఇసి మెంబర్ సతీష్ వర్మ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వైసిపి జిల్లా అధ్యక్షులు కెకె.రాజు పాల్గొని సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి.బాలరాజు, కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి, నాయకులు పేడాడ రమణికుమారి, అలంపల్లి రాజుబాబు తదితరులు పాల్గొన్నారు.

55వ వార్డు పరిధి తాటిచెట్లపాలెం వాటర్ ట్యాంక్ వద్ద వార్డు వైసిపి అధ్యక్షులు ఎర్రంశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యాన సంతకాల సేకరణ చేపట్టారు. కెకె.రాజు పాల్గొని సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో 55వ వార్డు కార్పొరేటర్ కెవిఎన్.శశికళ, జక్కంపూడి సత్యనారాయణ, గాలి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస : జివిఎంసి 2వ వార్డు పరిధి రాయపాలెంలో వార్డు వైసిపి అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, సీరపు శ్రీరాములు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. వైసిపి నాయకులు ఇంటింటికీ వెళ్లి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో అక్కరమాని మంగరాజు, జీరు వెంకటరెడ్డి, బింగి హరికిరణ్‌రెడ్డి పాల్గొన్నారు.

సంతకాలు సేకరిస్తున్న కెకె.రాజు తదితరులు

నేరాలు ఘోరాలు

విద్యార్థి ఆత్మహత్య

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కె.నగరపాలెం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఇంట్లోని బెడ్ రూమ్‌లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సిఐ బి.తిరుమలరావు కథనం ప్రకారం... నగరంలోని ఓ కార్పొరేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న కురందాసు చిన్మయానంద ఈ నెల 28న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. ప్రయివేటు ఉద్యోగం చేస్తున్న తల్లి దండ్రులు నగరంలోకి వెళ్లి రాత్రి 8.15 గంటలకు ఇంటికి చేరుకున్నారు. కుమారుడు పడక గదిలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఉండడాన్ని చూసి బోరున విలపించారు. ఇరుగు పొరుగు వారి సాయంతో కిందకు దించి రుషికొండలోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో ఆసుపత్రిలోనే ఈ నెల 29వ తేదీన మృతి చెందాడు. చదువులో వెనుకబాటు వల్లనే మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నామని పోలీసులకు తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు తండ్రి రమ పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ అమ్మోరు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు దుర్మరణం

ప్రజాశక్తి-యంత్రాంగం

కొమ్మాది : మధురవాడ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు పిఎం.పాలెం ఆర్‌హెచ్.కాలనీకి చెందిన గొంప జశ్వంత్ (20)గా పోలీసులు గుర్తించారు. శుక్రవారం అర్ధరాత్రి సుమారు 12:30 గంటల సమయంలో జశ్వంత్ విశాఖ నుంచి పిఎం.పాలెంవైపు ద్విచక్రవాహనంపై వస్తున్నాడు. ఎండాడ మహిళా పోలీస్ స్టేషన్ ఎదురుగా వచ్చేసరికి వెనుక నుంచి అతివేగంగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలో ఉన్న జశ్వంత్‌ను స్థానికులు కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని తండ్రి దేవుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిఎం.పాలెం సిఐ జి.బాలకృష్ణ నేతృత్వంలో ఎఎస్ఐ జె.రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నక్కపల్లి: మండలంలో వేంపాడు జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ సన్నిబాబు తెలిపారు.శ్రీకాకుళం జిల్లా పలాస కు చెందిన షేక్ తాజుద్దీన్ (36) బైక్ పై వస్తూ వేంపాడు హైవే జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకునే క్రమంలో తుని నుండి నక్కపల్లి వస్తున్న లారీ ఢీకొనడంతో షేక్ తాజుద్దీన్ అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ వెల్లడించారు.

జెసిబిలతో షాపులను తొలగిస్తున్న దృశ్యం

బీచ్ రోడ్డులో బడ్డీల తొలగింపు

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు బీచ్ రోడ్డు పరిధి చేపలుప్పాడ జంక్షన్‌తో పాటు కె.నగరపాలెం జంక్షన్ వరకు రోడ్డుకిరువైపులా ఉన్న పలు బడ్డీలను శనివారం జివిఎంసి ఒకటో జోన్ అధికారులు యంత్రాల సాయంతో తొలగించారు. దీని వల్ల కొన్ని బడ్డీలు ధ్వంసమయ్యాయి. చేపలు, నూడిల్స్ అమ్మే దుకాణాలు, పాన్ షాప్‌లు, టీ దుకాణాలను తొలగించారు. బాధితులు ఆందోళనకు దిగారు. రూ.లక్షలు ఖర్చు చేసి బడ్డీలు పెట్టుకుని ఏళ్ల తరబడి ఉపాధి పొందుతుంటే తొలగించి పొట్టగొట్టడం తగదని బాధితులు అధికారుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా ఉన్న పళంగా ఇలా తొలగించడం అన్యాయమని ఆర్‌డిఒ సంగీత్‌మాధుర్‌ను, తహశీల్దార్ పైలా రామారావును బాధితుల తరపున వార్డు కార్పొరేటర్ దౌలపల్లి ఏడుకొండల రావు అడిగారు. బాధితులు తీవ్ర అభ్యంతరం తెలపడంతో బడ్డీల తొలగింపును తాత్కాలికంగా నిలిపివేశారు.

కొవ్వొత్తులతో నిరసన తెలుపుతున్న డివైఎఫ్ఐ నాయకులు

పెంచలయ్య హంతకులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : నెల్లూరు డివైఎఫ్ఐ, ప్రజానాట్యమండలి నాయకులు పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్ మాఫియా గూండాలను వెంటనే అరెస్టు చేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాధవధార ఏకలవ్యకాలనీలో కొవ్వొత్తులతో నిరసన తెలుపుతూ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, డివైఎఫ్ఐ పిలుపు మేరకు 'డ్రగ్స్ అంతం డివైఎఫ్ఐ పంతం' అన్న నినాదంతో కళారూపాలతో ప్రజలలో ప్రచారం చేస్తున్న పెంచలయ్యను హత్య చేయడం దారుణమన్నారు. కొవ్వొత్తులతో నివాళులు తెలియజేశారు. కార్యక్రమంలో శ్రావణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఊర్వశి జంక్షన్ వద్ద సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వద్ది మాట్లాడుతూ, డ్రగ్స్ బారిన పడకుండా సమాజ చైతన్యం కోసం కృషిచేసిన యువ నాయకుడు పెంచలయ్య అన్నారు. పెంచలయ్యను కిరాతకంగా హత్యచేసిన నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం జోన్ కార్యదర్శి బొట్టా ఈశ్వరమ్మ, జోన్ నాయకులు రాజు, శ్రావణ్, అప్పారావు, సిఐటియు కార్యదర్శి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలల సంరక్షణకు కృషి

ప్రజాశక్తి-సీతమ్మధార : బాలల సంరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఎయు పూర్వ ఆచార్యులు కె.రవి కోరారు. ఎన్జీవో పాత్రపై శనివారం పౌర గ్రంథాలయంలో వివిధ వర్గాల అభిప్రాయ సేకరణకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, బాల వికాస ఫౌండేషన్ ప్రతినిధులు నరవ ప్రకాశరావు, విశాలాక్షి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కె.రవి మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్జీవోల పాత్రను బలోపేతం చేయాలని, బాలల అక్రమ రవాణాలో దేశంలో రాష్ట్రం మూడవ స్థానంలో ఉండడం, డ్రాప్ అవుట్లు అధికంగా ఉండడం విచారకరమని అన్నారు. సమస్యను అర్థం చేసుకొని ప్రణాళికకు ప్రభుత్వం ఎన్జీవోలతో కలిసి పనిచేయాలని సూచించారు. నిజాయితీతో కూడిన సర్వే అత్యవసరమన్నారు. 12 నెలల చర్యల ప్రణాళికలతో కూడిన జిల్లా, రాష్ట్ర స్థాయి రోడ్ మ్యాప్ రూపొందించి అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోలు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్ వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌వికె.పరుశురాం

గురజాడ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి -గాజువాక : పాత గాజువాకలో గురజాడ అప్పారావు విగ్రహాన్ని ఏర్పాటుచేయాలని గాజువాక జోనల్ కమిషనర్‌కు, తహశీల్దార్‌కు జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎస్‌వికె.పరశురాం శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంఘసంస్కర్త, నవయుగ వైతాళికుడు గురజాడ విగ్రహాన్ని గాజువాకలో స్థాపించడం ఎంతైనా అవసరమని పేర్కొన్నారు. గురజాడ శత జయంతి ఉత్సవాలను అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. వినతిపై తహశీల్దార్ శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ శేషాద్రి స్పందిస్తూ ఉన్నతాధికారులకు ఈ వినతిపత్రాన్ని పంపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర ఇండియన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, స్వామి విద్యా నికేతన్ పాఠశాల విద్యార్థులు 30 మంది గురజాడ వేషధారణతో వచ్చి, ఆయన రచించిన 'దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా' గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా సహాయ కార్యదర్శి ఎ.వాసుదేవరావు, సమతా కన్వీనర్ కె.కిరణ్మయి, సూర్యకుమారి పాల్గొన్నారు.

కార్మికులకు అండగా సిఐటియు

ప్రజాశక్తి- ములగాడ : కార్మికులకు సిఐటియు అండగా ఉంటుందని ఐపిఎల్ గొడౌన్స్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు చెప్పారు. మారుతి జంక్షన్ సమీపంలోని ఐపిఎల్ గొడౌన్స్ వద్ద ముఠా కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ, ప్రతి రెండేళ్లకూ కార్మికుల జీతభత్యాల కోసం అగ్రిమెంట్ జరుగుతుందని, పెరుగుతున్న ధరలకనుగుణంగా కార్మికులకు రేట్లు పెంచాలని ఐపిఎల్ గొడౌన్స్ యాజమాన్యంతో సిఐటియు చర్చలు జరుపుతుందని వివరించారు. చట్టపరంగా ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయాలు కల్పించాలని, గొడౌన్ పని ప్రదేశాల్లో మంచినీరు, భోజన విశ్రాంతి గదులు, కరెంటు సదుపాయాలు కల్పించాలని యాజమాన్యంతో మాట్లాడినట్టు ఆయన తెలిపారు. డిమాండ్లను నెరవేర్చేందుకు యాజమాన్యం అంగీకరించినట్టు చెప్పారు. సిఐటియు 18 అఖిలభారత మహాసభల నేపథ్యంలో చేపట్టే బహిరంగసభలో కుటుంబాలతో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐపిఎల్ గొడౌన్స్ అధ్యక్షులు పూడి పైడిరాజు మాట్లాడుతూ, ఇఎస్ఐ, పిఎఫ్ కార్మికులందరూ కట్టుకోవాలని అన్నారు. పిఎఫ్, ఇఎస్ఐ ఉంటే కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అందుతాయని తెలిపారు. కార్మికులంతా ఐక్యంగా ఉండి హక్కుల కోసం పోరాడాలన్నారు. ఐపిఎల్ గొడౌన్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, సిఐటియు మహాసభల సందర్భంగా 15 రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో గొడౌన్ కార్యదర్శి సన్యాసిరావు, ఆఫీస్ బేరర్స్ కాటంరాజు, అవతారం జాన్, శ్రీను, రాజు కమిటీ మెంబర్లు, మేస్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జగ్గునాయుడు

సిఐటియు మహాసభలను జయప్రదం చేయాలి

విరాళం అందిస్తున్న విమ్స్ కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - యంత్రాంగం

ఆరిలోవ : సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని స్థానిక నాయకులు పిలుపునిచ్చారు. విమ్స్ హాస్పిటల్ కాంట్రాక్టు శానిటేషన్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం విమ్స్ ప్రాంగణంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి, ప్రభుత్వ హాస్పిటల్స్ కాంట్రాక్ట్ కార్మికుల గౌరవాధ్యక్షులు పి.వెంకటరావు మాట్లాడుతూ, విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత మహాసభలు మొదటిసారిగా జరుగుతున్నాయని దీన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ మహాసభల జయప్రదానికి విమ్స్ హాస్పిటల్ కాంట్రాక్ట్ శానిటేషన్ కార్మికులు రూ.25వేలు విరాళంగా అందించారు. వీరికి సిఐటియు మద్దిలపాలెం జోన్ కమిటీ అభినందనలు తెలిపింది. జనవరి 4వ తేదీన జరిగే బహిరంగ సభకు విమ్స్ హాస్పిటల్ కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో విమ్స్ హాస్పిటల్ అధ్యక్ష, కార్యదర్శులు వై.కనకరాజు, సి.హెచ్. పార్వతి, కోశాధికారి కె.కనకమహాలక్ష్మి, కమిటీ సభ్యులు అన్నపూర్ణ, నగేష్, ఐ.భాస్కరరావు 60 మంది శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

గోపాలపట్నం : సిఐటియు అఖిల భారత మహాసభల పోస్టర్‌ను గోపాలపట్నం సిఐటియు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు గోపాలపట్నం జోన్ ప్రధాన కార్యదర్శి బలివాడ వెంకటరావు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి జరుగుతున్న ఈ మహాసభల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జనవరి 4వ తేదీన జరిగే బహిరంగ సభలో కార్మికులంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జోన్ నాయకులు పల్లా అనసూయ, టివిఎస్ఎన్.రాజు, సబ్బవరపు పైడన్న, సాంబమూర్తి పాల్గొన్నారు.

కిమ్స్ ఐకాన్‌లో రోబోటిక్ మోకాళ్ల మార్పిడి చికిత్స

ప్రజాశక్తి -గాజువాక : కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు విజయవంతంగా జరుగుతున్నాయని హాస్పిటల్ ఎండి, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పథకంశెట్టి సతీష్‌కుమార్ తెలిపారు. హాస్పిటల్‌లో శనివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కీళ్ల మార్పిడి రంగంలో రోబోటిక్ చికిత్స ఒక సంచలనమని, అటువంటి సేవలు కిమ్స్ ఐకాన్ హాస్పిటల్లో అందిస్తున్నందుకు చాలా ఆనందకరంగా ఉందని పేర్కొన్నారు. రోబోటిక్ శస్త్రచికిత్సతో ఖచ్చితత్వం పెరుగుతుందని, మానవ తప్పిదం తగ్గుతుందని వివరించారు. రోబోటిక్ విధానం వల్ల కండకోత చిన్నగా ఉండటంతో నొప్పి తక్కువగా ఉండి, వేగంగా కోలుకుంటారని తెలిపారు. రోబోటిక్ కీళ్ల మార్పిడి సర్జరీ కోసం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి మహానగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రస్తుతం కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటువంటి మేజర్ ఆపరేషన్స్ చేయించుకునేటప్పుడు హాస్పిటల్‌లో మిగతా ముఖ్యమైన విభాగాల సపోర్ట్ ఎంత ఉందో చూసుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఆపరేషన్ సమయంలో కానీ తర్వాత కానీ అనుకోకుండా కార్డియాలజీ, నెఫ్రాలజీ లాంటి పెద్ద సమస్యలు వచ్చినప్పుడు వాటిని ఎదుర్కొనే సామర్థ్యం హాస్పిటల్‌కు ఉండేలా చూసుకొని చూసుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. రోబోటిక్ ద్వారా మోకాళ్ల మార్పిడి చేయించుకున్న చంద్రరావు, సాధు సుధీర్ సింగ్, సుంకర అప్పారావు మాట్లాడుతూ, తాము ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరగా కోలుకున్నామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో కిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి బలరాంకృష్ణ, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ గోపాలరాజు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఈశ్వర్‌ప్రసాద్ పాల్గొన్నారు.

రోబోటిక్‌తో ఆపరేషన్ చేసుకున్న రోగులు, డాక్టర్ సతీష్

డ్రైయినేజీ పనుల పరిశీలన

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 25వ వార్డు పరిధి రెల్లివీధిలోని కనకదుర్గమ్మ గుడి వెనుక డ్రెయినేజీ పూడుకుపోవడంతో చేపట్టిన పనులను కార్పొరేటర్ సారిపల్లి గోవింద్ శనివారం పరిశీలించారు. డ్రెయినేజీ పూడుకుపోవడంతో మొంథా తుపాను సమయంలో నీరు రోడ్డు, ఇళ్లలోకి వచ్చిన ఇబ్బందులు పడడాన్ని గమనించిన కార్పొరేటర్ అత్యవసర పనుల కింద పూడికల తొలగింపు పనులు చేపట్టారు. శనివారం వార్డు పర్యటనలో భాగంగా పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

ఘనంగా శరగడం పుట్టినరోజు

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 96వ వార్డు పరిధి ఎల్‌విసి కాలనీలో వైసిపి మన్యం జిల్లా పరిశీలకులు శరగడం చిన అప్పలనాయుడు పుట్టినరోజు వేడుకలను శరగడం యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్‌రాజు, కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంటు వైసిపి సమన్వయకర్త బొడ్డేటి ప్రసాద్ పెందుర్తి ఇన్‌ఛార్జి దిలీప్‌కుమార్, గాజువాక సమన్వయకర్త తిప్పల దేవన్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. చిన అప్పలనాయుడును సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మెగా రక్తదాన, కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. రక్తదాతలకు చిన్న అప్పలనాయుడు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, వార్డు అధ్యక్షులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 97వ వార్డు పరిధి సప్తగిరినగర్‌లోని ప్రైవేట్ కల్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి విన్నకోట రాము ఆధ్వర్యంలో శనివారం పార్టీ సంస్థాగత నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎఐసిసి జాయింట్ సెక్రెటరీ పాలకవర్మ మాట్లాడుతూ, పార్టీ బలోపేతం దిశగా జిల్లా ప్రెసిడెంట్లను నియమించనున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతమైతే రానున్న రోజుల్లో గెలవడానికి అవకాశాలు ఉంటాయన్నారు. పార్టీ బలోపేతం కావడానికి అన్ని చర్యలూ చేపడుతున్నట్లు చెప్పారు. విన్నకోట రాము మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అన్ని విధాలా కృషిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి కో-ఆర్డినేటర్ సుశాంత్ మిశ్రా, పిసిసి మాజీ జనరల్ సెక్రెటరీ బోడ వెంకట్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మీసాల సుబ్బన్న పాల్గొన్నారు.

విఆర్‌ఒపై చర్యకు డిమాండ్

ప్రజాశక్తి -గాజువాక : జిఒ45కు సంబంధించిన క్రమబద్ధీకరణపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న విఆర్‌ఒపై చర్యలు తీసుకోవాలని గాజువాక తెలుగుదేశం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గాజువాక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో జిఒ 301 పట్టాలపై అప్పటి యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనిచేసి ప్రజల మన్ననలు పొందితే, ఇప్పటి యంత్రాంగం తీవ్రంగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకోకపోతే తీవ్ర నిరసన చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గాజువాక బిసి సెల్ అధ్యక్షులు తమిరె శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి దొడ్డి సత్యారావు, నాయకులు పెద్దాడ సోమనాయుడు, బట్టప్రకాష్ పాల్గొన్నారు.

తుపాన్‌తో వరి రైతుల్లో ఆందోళన

పొలాల్లోనే కుప్పలు పెడుతున్న వైనం

వరి పంటను కల్లాలకు తీసుకెళ్తున్న రైతులు

ప్రజాశక్తి-దేవరాపల్లి : దిత్వా తుఫాను నేపథ్యంలో వరి రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. నెలల తరబడి పడ్డ కష్టం పంట రూపంలో చేతికొచ్చే సమయంలో దిత్వా తుఫాను రూపంలో పెను ప్రమాదం ముంచుకొస్తుంది. అప్పులు చేసి, రాత్రింబవళ్ల కంటి మీద కునుకు లేకుండా కాపాడుకున్న వరి పైరును, కోత దశలో కురిసే వర్షం నుంచి ఎలా కాపాడుకోవాలన్న భయంతో దేవరాపల్లి మండలంలోని రైతన్నలు బిక్కుబిక్కుమంటున్నారు. గతేడాది ఇదే సమయంలో అకాల వర్షాలకు తడిసి, రంగుమారిన ధాన్యంతో పడ్డ కష్టాలు, జరిగిన నష్టాలు ఇంకా కళ్లముందే ఉండటంతో ఈ ఏడాది కూడా అదే పరిస్థితి వస్తుందేమోనని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో, వాతావరణం కూడా శనివారం ఒక్కసారిగా మారిపోయింది. ఆకాశం అంతా మబ్బులు కమ్ముకొని, ఎప్పుడైనా వర్షం కురిసేలా ఉండటంతో రైతుల గుండెల్లో దడ మొదలైంది. చేతికొచ్చిన పంటను కాపాడుకునేందుకు ఇప్పుడు వారంతా హడావిడిగా పనుల్లో పడ్డారు. కోసిన పంట తడవకుండా ఉండాలంటే వెంటనే వాటిని కల్లాలకు చేర్చాలి, లేదంటే కుప్పలుగా వేసి టార్పాలిన్లతో కప్పాలి. కానీ, ఈ అత్యవసర సమయంలో కూలీలు ఎవరూ దొరకడం లేదు. దీంతో చేసేది లేక, రైతు కుటుంబ సభ్యులే పొలాల వద్దకు పరుగులు తీశారు. వయసుతో నిమిత్తం లేకుండా అందరూ కలిసి, కోసిన వరి కంకులను కట్టలుగా కట్టి, తలలపై మోసుకుంటూ హడావిడిగా కల్లాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరికొంత మంది పొలాల్లోనే కుప్పలు పెడుతున్నారు. ఏ పొలంలో చూసినా, కుటుంబ సభ్యులంతా కలిసి ఆదరాబాదరాగా వరి కుప్పలు వేయడం, వాటిని తడవకుండా కప్పేందుకు తిప్పలు పడటమే కనిపిస్తోంది. పడిన కష్టాన్ని కాపాడుకునే ఈ పరుగులో, రైతు గుండె నిండా భయం, కష్టం తప్ప ఇంకేమీ కనిపించడం లేదు. ప్రభుత్వం స్పందించి, వెంటనే సహాయక చర్యలు చేపట్టి,

పొలంలోనే కుప్పలు వేస్తున్న రైతులు

నష్టపోకుండా ఆదుకోవాలని రైతన్నలు వేడుకుంటున్నారు. దేవరాపల్లి మండలంలో 10400 ఎకరాలలో వరి సాగు జరిగిందని, 30 శాతం మేర కోతలు పూర్తయ్యాయని మండల వ్యవసాయ శాఖ అధికారిణి ఎల్. వై. కాంతమ్మ తెలిపారు.

కె.కోటపాడు : ఆకాశము మేఘావృతం అవ్వడంతో రైతులు వరి చేను కుప్పలు పెడుతున్నారు. తుఫాను వస్తుంది వర్షాలు పడే అవకాశం ఉంది రైతులు వరి పొలమును కొయ్యవద్దని అధికారులు ప్రకటనలు చేసినా ఎండ కాయడంతో రైతులు కోతలు కోశారు. శనివారం ఉదయం నుంచి ఆకాశము మేఘాలు కప్పి ఉండడంతో రైతులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఇప్పుడు మాత్రం వర్షం పడే అవకాశం ఉందని కోసిన వర్షాలు తడిసిపోతాయని భావించిన రైతులు కోసిన వరి పొలంలోనే కుప్పలు పెడుతున్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న గొంతిన శ్రీనివాసరావు

పేదలకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కశింకోట : భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జన్మదిన వారోత్సవం భాగంగా కశింకోట సత్యసాయి ఆశ్రమం వద్ద పేదలకు దుప్పట్లును టిడిపి మండల అధ్యక్షులు గొంతిన శ్రీనివాసరావు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవా భావం కలిగి ఉండాలన్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఉగ్గిని రమణమూర్తి, పెంటకోట రాము, పిఏసియస్ అధ్యక్షులు సిదిరెడ్డి శ్రీను, నైనంశెట్టి రమణరావు, కాంగ్రెగుల సతీష్, తాకాశి కృష్ణ, ఉగ్గిని నాయుడుబాబు, రేఖ రామకృష్ణ, గంటా యువసేన నాయకులు జెర్రిపోతుల నూకినాయడు, గొంతిన గంగాధర్, పాల్గొన్నారు.

పెన్షన్‌దారులు జీవన ప్రమాణ ధ్రువపత్రం సమర్పించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారులు తమ జీవన ప్రమాణ ధ్రువపత్రాలు 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 వరకు తప్పనిసరిగా సమర్పించవలసి ఉంటుందని జిల్లా ఖజానా అధికారి వి.ఎల్. సుభాషిణి తెలిపారు. ఇప్పటికే సమర్పించిన ధ్రువపత్రాలు ఈ సంవత్సరానికి పరిగణించబడవని, అందువల్ల పెన్షన్‌దారులు కొత్త సంవత్సరానికి సంబంధించిన తాజా ధ్రువపత్రాలను నిర్దిష్ట గడువులోగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. జీవన ప్రమాణ ధ్రువపత్రాన్ని జిల్లా ఖజానా కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయాలు, మీసేవా కేంద్రాలు, పోస్టాఫీసులు, బ్యాంకులు లేదా జీవన ప్రమాణ యాప్ ద్వారా కూడా సమర్పించవచ్చని సుభాషిణి పేర్కొన్నారు. ధ్రువీకరణ ప్రక్రియలో ఆధార్ కార్డు, పెన్షన్ ఐడి లేదా పిపిఓ సంఖ్య, ఓటిపి కోసం మొబైల్ నెంబర్, బ్యాంక్ పాస్‌బుక్ దగ్గర ఉండాలని ఆమె తెలిపారు.

ప్రజలకు ఇబ్బంది లేకుండా స్పీడ్ బ్రేకర్లు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి అండర్ బ్రిడ్జి వద్ద భారీ లారీ లోడుతో రైల్వే గడ్డర్లను ఢీ కొట్టిన ఘటనలో గడ్డర్లు దెబ్బ తినడం జరిగింది. ఇలా జరగడం రెండోసారి కావడంతో రైల్వే శాఖ అనాలోచితంగా పెద్ద పెద్ద స్పీడ్ బ్రేకర్లను అండర్పాస్కు ఇరువైపులా నిర్మించింది. వీటి పైనుంచి అతి భారీ, భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో స్థానిక కూటమి నాయకులు, వైసిపి, నాయకులు, ప్రజా సంఘాలు, ఆమ్ ఆద్మీ, సిపిఎం, సిఐటియు వంటి కార్మిక సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. దీంతో జీవీఎంసీ జోనల్ కమిషనర్ కె చక్రవర్తి రైల్వే శాఖ అధికారులతో చర్చించి ప్రజలకు ఇబ్బంది లేకుండా స్పీడ్ బ్రేకర్లను సరి చేయించారు. భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశించకుండా గుండాలు జంక్షన్ వద్ద గడ్డర్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రజాశక్తికి వివరించారు. త్వరలోనే ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని తెలియజేశారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి నోబెల్ టీచర్ అసోసియేషన్ విశేష కృషి చేస్తోందని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుంపాల వెంకటరమణ, నక్క శ్రీనుబాబు, రాష్ట్ర కార్యదర్శి పెనుమత్స కృష్ణంరాజు పేర్కొన్నారు. అనకాపల్లి పట్టణం, మండల పరిధిలోని పలు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను శనివారం సంఘ ప్రతినిధులతో కలిసి వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అవసరం మేరకు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా, అనుబంధంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఎవి నూకేష్, రాష్ట్ర ప్రతినిధులు ఉమామహేశ్వరావు, కృష్ణ మోహన్, ఉమామహేశ్వరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయంలో గ్రీవెన్స్

ప్రజాశక్తి- కశింకోట : కశింకోట మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం జరిగింది. పలు ఫిర్యాదులను స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి లక్ష్మి సుభాషిణి, సీఐ అల్లు స్వామి నాయుడు, తహశీల్దారు తిరుమలరావు, ఎంపిడిఓ సిహెచ్.చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆపద మిత్ర వాలంటీర్లు

ఆపద మిత్ర వాలంటీర్లకు అభినందనలు

ప్రజాశక్తి-అనకాపల్లి : యువ ఆపద మిత్ర స్కీమ్‌లో భాగంగా ఒడిశా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన శిక్షణలో అనకాపల్లి జిల్లా నుండి 10 ఆపదమిత్ర వాలంటీర్లు పాల్గొని విజయవంతంగా శిక్షణ పూర్తి చేసి జిల్లాకు విచ్చేసిన సందర్భంగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విజయ క్రిష్ణన్, జాయింట్ కలెక్టర్లను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శిక్షణ సమయంలో నేర్చుకున్న సహాయక చర్యలు, రక్షణ కార్యకలాపాలు, అత్యవసర సన్నద్ధత, ప్రాథమిక జీవరక్షణ పద్ధతుల గురించి వారు కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు వివరించారు. ఆపదమిత్ర వాలంటీర్ల కృషిని జిల్లా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం సమన్వయ విభాగం పర్యవేక్షకులు ఎస్‌వీఎస్ వాసు నాయుడు, సీనియర్ సహాయకులు రెహమ్ తుల్లా తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు ఉత్తర్వులు అందజేత

ప్రజాశక్తి- అనకాపల్లి : రాష్ట్ర ప్రభుత్వ మూడెంచల విధానంలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి అనకాపల్లి జిల్లాకు విశాఖపట్నం, పాడేరు (ఏఎస్ఆర్), అనకాపల్లి జిల్లాల నుంచి శుక్రవారం నూతనంగా నియమితులైన 24 మంది డిప్యూటీ ఎంపీడీవోలు, జీవీఎంసీ పరిధిలో అనకాపల్లి, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలో ముగ్గురు యుఎల్‌బిఎస్‌డబ్ల్యుఎస్ అధికారులను నియమించారు. నూతనంగా నియమితులైన వీరికి కలెక్టర్ విజయకృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి చేతుల మీదుగా ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ వార్డు సచివాలయాల అధికారి ఎస్ మంజులవాణి, పాల్గొన్నారు.

విఆర్‌ఒల సంఘం మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల వీఆర్వోల సంఘం నూతన కమిటీ ఎన్నిక శనివారం దేవరాపల్లి తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల వీఆర్వోలు హాజరై నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎస్.వెంకన్న దొర, ఉపాధ్యక్షుడిగా పి.జామయ్య, కార్యదర్శిగా కె. రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా ఈ.అప్పారావు, కోశాధికారిగా బి.ఎర్రకయ్య ఎన్నుకోబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు తహశీల్దార్ పి.లక్ష్మీదేవి, డిప్యూటీ తహశీల్దార్ అప్పారావును మర్యాదపూర్వకంగా కలిశారు. వీఆర్వో సమస్యల పరిష్కారం, సంక్షేమ చర్యలు, ఫీల్డ్ సేవల మెరుగుదలకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

ఉచిత ఇసుక పేరుతో అక్రమాలు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఉచిత ఇసుక పేరుతో అక్రమార్కులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ జేబులో నింపు కుంటున్న సంఘటన దేవరాపల్లి మండలంలో జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు. అక్రమ ఇసుక ర్యాంపులను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలోని రాజకీయ నేతల అండ దండలతో నిబంధనలకు విరుద్ధంగా రాత్రి పూటలా ఇసుకను జెసిబిలతో తీసి పగల పూట ట్రాక్టర్ల ద్వారా దర్జాగా తరలించుకు పోయి విక్రయిస్తున్నారని తెలిపారు. మండలంలోని తేనుగుబాడి, తామరబ్బ, వెంకట రాజుపురం, తిమిరాం, వేచలం, బోయిల కింతాడతో పాటు మరి కొన్ని గ్రామాల్లో కొంత మంది లక్షలాది రూపాయలకు వేలం పాటలు నిర్వహించి ప్రభుత్వానికి రావలసిన సొమ్మును అక్రమార్కులు కాజేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా వ్యాపారం సాగిస్తున్నా పోలీసు, రెవిన్యూ అధికారులకు తెలిసి కూడా చూసీచూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసి వాగులు వంకలు నదీ ప్రాంతాల్లో తవ్వేస్తున్నారని, దీంతో నదులపై బ్రిడ్జిలు కూలిపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని లేదంటే సోమవారం జిల్లా కలెక్టర్ వారికి పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

యలమంచిలిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మున్సిపల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

ప్రజాశక్తి-యలమంచిలి : అన్ని విధాలుగా అనుకూలమైన యలమంచిలిని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా నిర్ణయం తీసుకోవాలని మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలా రమాకుమారి అధ్యక్షతన శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ పరిశ్రమలు వస్తున్నాయంటూ నక్కపల్లి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనికి చైర్‌పర్సన్ రమాకుమారి బదులిస్తూ ఈ సంగతి ఎమ్మెల్యే విజయకుమార్, కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని వినతి సమర్పించిన సభ్యులకు హామీ ఇచ్చారు. ఆలస్యంగా ప్రారంభమైన మున్సిపల్ జనరల్ బాడీ సమావేశంలో వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, ఆరెపు గుప్తా మాట్లాడుతూ వస్తాయో రావో తెలీని బల్క్ డ్రగ్ , ఉక్కు పరిశ్రమల పేరుతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతుంటే ప్రతిపాదిత రెవెన్యూ డివిజన్ అన్ని మండలాలకు కేంద్రంగా ఉన్న యలమంచిలిలో ఏర్పాటుకు ప్రభుత్వంపై నాయకులు ఒత్తిడి తేవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జీవోఆర్టీ నెంబర్ 1491 ప్రకారం యలమంచిలి, రాంబిల్లి,

మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమాకుమారి

అచ్యుతాపురం, మునగపాక, ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట, కోటవురట్ల మండలాలు కలుపుతూ నోటిఫికేషన్ ఇవ్వడం పట్ల సభ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అనంతరం ఎంపిడిఓ కార్యాలయం దగ్గరలో గల రైతు బజార్ మరమ్మతుల కోసం రూ.4.9 లక్షలతో, 5 హెండ్ బోరు బావులు ఏర్పాటుకు రూ.4.19 లక్షలు కేటాయిస్తూ తీర్మానించారు. మున్సిపల్ ఏరియాలోని పాడైన రోడ్లు, కల్వర్టులకు నిధులు కేటాయిస్తూ తీర్మానించారు. కార్యక్రమంలో కమిషనర్ బివిఎస్ ప్రసాదరాజు, ఇంజనీరింగ్ అధికార్లు నానాజీ, సుబ్బారావు,ఎంఇఓ సూర్యప్రకాశ్, కౌన్సిలర్లతో పాటు వివిధ రంగాలకు చెందిన అధికార్లు పాల్గొన్నారు.

గంగవరంలో గ్రావెల్ దందా

ప్రజాశక్తి-సబ్బవరం : ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖపట్నం ముందంజలో ఉంది. ఓ నగరం అభివృద్ధి చెందుతుందంటే భవనాలు, రోడ్లు, బ్రిడ్జిలు, కంపెనీల నిర్మాణాలు జోరుగా సాగడమే. అందుకోసం ముఖ్యంగా గ్రావెల్, మట్టి చాలా అవసరం. విశాఖకు ఆనుకొని ఉన్న సబ్బవరం మండలం గంగవరం, నంగినారపాడు, వెదుళ్లనరవలు కూత వేటులోనే ఉన్నాయి. అందువలన ఈ గ్రామాల్లో ఇంటికొకరు గ్రావెల్ వ్యాపారం సాగిస్తున్నారు. ఈ గ్రావెల్ మాఫియా నిత్యం గ్రావెల్ అక్రమ తవ్వకాలు జరుపుతూ ఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆ నాయకుల పేరు చెప్పుకొని పబ్బం జరుపుకుంటున్నారు. అధికారులకు ముడుపులు చెల్లిస్తూ కొండలు కరిగిస్తున్నారు. మండలంలోని గంగవరంలో అక్రమార్కులు బోగస్ స్లిప్పులు, నకిలీ అనుమతి పత్రాలు వేరే కంపెనీ పేరున చూపించి గ్రావెల్‌ను గంగవరం సర్వే నెంబర్ 59లో అక్రమంగా త్రవ్వి రవాణా చేస్తున్నట్లు గ్రామస్తులు ధ్వజమెత్తారు. గ్రామానికి చెందిన గొర్లి వెంకటరమణ అనే వ్యక్తి కుంచా రమణమ్మ పేరున గ్రావెల్ అనుమతులు ఉన్నట్లు నకిలీ పత్రాలు చూపించి కొండను రాత్రికి రాత్రే తవ్వి అక్రమంగా గ్రావెల్ లోడ్లు, లోడ్లు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో జగనన్న కాలనీ రోడ్డు ధ్వంసం కావడమే కాకుండా, కాలనీలు, రోడ్లు దుమ్ము ధూళి మయం అవ్వడంతో ఆ గ్రామంలో ఉన్న జగనన్న కాలనీ లబ్ధిదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ గ్రావెల్ గంగవరం సర్వేనెంబర్ 59 కొండ నుండి అక్రమంగా గ్రావెల్ మాఫియా త్రవ్వుతున్నట్లు వారు ఆరోపిస్తున్నారు. ఒక రోజుకు 40 లక్షల నుండి 70 లక్షల విలువ గల గ్రావెల్‌ను అక్రమంగా రవాణా అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అయితే గ్రావెల్ మాఫియా వెనుక రాజకీయ నేతల అండదండలు ఉన్నట్లు కూడా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇటు మైన్స్ అధికారులు గానీ, రెవెన్యూ అధికారులు కానీ, పోలీసు అధికారులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు ఆరోపణలు ఉండడమే కాకుండా, వారికి కూడా ముడుపులు ముడుతున్నాయని గ్రామస్తులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, మైన్స్ అధికారులు, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేకుంటే తాము ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ మేరకు గ్రామస్తులు మేడిశెట్టి నాయుడు, మాటూరి గణేష్, మాటూరి సాయి, మాటూరి రాము, మాటూరి శ్రీను, గొర్లి పైడిరాజు తదితరులు మీడియాతో మాట్లాడి తమ ఆవేదనను వెల్లబుచ్చారు.

తమ ఆవేదనను వెల్లబుచ్చుతున్న గంగవరం గ్రామస్తులు

విశ్వనాథంను సత్కరిస్తున్న పాఠశాల సిబ్బంది

విశ్వనాథంకు ఘన సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన అప్పల్ల సత్య వెంకట విశ్వనాథం శనివారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యా కమిటీ చైర్మన్ పెతకంశెట్టి బలరాం తదితరులు విశ్వనాథం దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతూ తాను 40 సంవత్సరాలపాటు అధికారుల, సహ ఉపాధ్యాయుల సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించడం జరిగిందన్నారు. తనను సత్కరించిన ఉపాధ్యాయుల బృందాన్ని, విద్యా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శంకర్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సాధన సమితి నాయకులు

యలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఏర్పాటు

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి పట్టణంలో యలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఏర్పాటైంది. శనివారం సమితి మొదటి సమావేశం జరిగింది. కొత్తగా ఏర్పాటుచేసిన రెవెన్యూ డివిజన్లో నక్కపల్లి రెవెన్యూ డివిజన్‌ను యలమంచిలి కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అంటే ఏమిటి, దాని అవసరం ఏమిటి, రెవెన్యూ డివిజన్ కోసం పోరాడాల్సిన ఆవశ్యకతపై చర్చించారు. యలమంచిలి రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. యలమంచిలిలో డిసెంబర్ 4న ర్యాలీ, మానవహారం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరణం శ్రీహరి, ఎల్లపు రాజు, అడపా శేషగిరిరావు, నక్క శివశంకర్, ఆకుల వెంకటేష్, రావి రామసత్యం, గనిశెట్టి ఏసుదాసు, కరణం ప్రసాద్, దొడ్డి రవి పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : కార్మికుల సొమ్మును కాజేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి కార్మికులు సమస్యలపై ఆసుపత్రి సూపరింటెండెంట్ కృష్ణను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా లక్ష్మణ మాట్లాడుతూ కార్మికులు, పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, జీతాలు డబ్బులు కాజేసిన పాత శానిటేషన్ కాంట్రాక్టర్లు టివిటి కంపెనీ వారిపై చర్యలు ఎందుకు అధికారులు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోని వారి లిస్ట్ బ్యాక్ లిస్ట్ లో పెట్టాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియూసీ నాయకులు బంగారి రవికుమార్, కార్మికులు వడ్డాది పోలరావు, నూకరాజు, వడ్డాది అప్పలరాజు, ఈశ్వరరావు, వినోద్, రామకృష్ణ, వెంకట లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్‌కు సమస్యలను వివరిస్తున్న నాయకులు

అన్న క్యాంటీన్‌లో అరకొరగా కూరలు

పట్టించుకోని అధికారులు

యలమంచిలి అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి పట్టణంలో ఉన్న అన్న క్యాంటీన్‌లో అరకొరగా కూరలు పెడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అన్న క్యాంటీన్‌లో ప్రతిరోజు ఉదయం 120 టిఫిన్లు, మధ్యాహ్నం 400 భోజనాలు, రాత్రికి 120 భోజనాలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశారు. శనివారం 350 భోజనాలతో మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభం కాగా సుమారు 1.20 గంటల సమయానికి కూర, అన్నం మాత్రమే మిగిలాయి. అప్పటికి 250 టోకెన్లు మాత్రమే అయ్యాయి. ఇంకా 100 టోకెన్లు ఉన్నాయి. కాని పప్పు, పెరుగు, పచ్చడి ఏమి లేవు. టోకెన్లు ఇచ్చే వారు కొత్తగా వచ్చేవారికి అన్నం, కూర మాత్రమే ఉన్నాయి, కావాలంటే టోకెన్ ఇస్తాను అని ముందే చెబుతున్నారు. కొద్దిమంది తీసుకోగా, మరికొంతమంది వద్దు అని వెనక్కి వెళ్లారు. టోకెన్ తీసుకున్నవారు వట్టి కూరతో అన్నం తినలేక ఇబ్బంది పడ్డారు. మరికొందరు ఆకలితో వచ్చినవారు ఉసురుమని వెనక్కి వెళ్లారు. ప్రతిరోజు ఉదయం టిఫిన్ సమయంలో కూడా చట్నీ సరిపడా రావటం లేదని, కూరలు ఎప్పుడు అర, కొరగానే వస్తున్నాయి అని లబ్ధిదారులు చెబుతున్నారు. అధికారులు పర్యవేక్షణ సరిగా లేకపోవడం వలనే నిర్వాహకులు ఇష్టానురీతిలో పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. పప్పు, పెరుగు, పచ్చడి ఎందుకు తక్కువగా పంపారు అని, కాంట్రాక్టర్ వెంకటేష్‌ను ప్రజాశక్తి ప్రతినిధి చరవాణిలో సంప్రదించగా, రోజు బాగానే వస్తాయి, ఈరోజు ఎందుకు అలా జరిగింది అనేది తెలియదు, తెలుసుకుంటాను అని చెప్పారు.

అర్హులందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-వడ్డాది : అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. శనివారం వడ్డాదిలో అధికారులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇళ్లు, ఇళ్ల స్థలాలు కావాల్సిన వారు ఈనెల 30వ తేదీ లోపు సంబంధిత డాక్యుమెంట్లతో సచివాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. వచ్చిన అన్ని దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, అవసరమైతే ఇంటింటి సర్వే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుల ఆధారంగా ప్రభుత్వం ఇళ్ల స్థలాలకు భూ సమీకరణ చేస్తుందన్నారు. ఆన్లైన్ జాబితాలో పేర్లు ఉన్న వాళ్ళకే ఇళ్ల స్థలాల మంజూరు చేస్తారని గుర్తు చేశారు. అదనపు సమయం కేటాయించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, ఎంపీపీ లవరాజు, సర్పంచ్ కోరుకొండ కామలక్ష్మి సూరప్పారావు, స్టేట్ గ్రంథాలయ పరిషత్ మెంబర్ సిరిగిరి శెట్టి శ్రీరామ్మూర్తి, స్థానిక కూటమి నేతలు దొండా సన్యాసిరావు, దొండా గిరిబాబు, కుబిరెడ్డి వెంకటరావు, సింగంపల్లి రమేష్, పేరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల దరఖాస్తు గడువు పొడిగించాలి

ప్రజాశక్తి-వడ్డాది : ఇళ్ల స్థలాలు, ఇళ్లకు దరఖాస్తు గడువును పొడిగించాలని వడ్డాది పట్టణ టిడిపి అధ్యక్షులు దొండా నరేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆన్లైన్ సర్వర్ సమస్యలు, సచివాలయ సిబ్బంది సెలవులు కారణంగా వడ్డాది గ్రామపంచాయతీలో దరఖాస్తులు సమర్పించడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. హౌసింగ్ యాప్ సర్వర్ డౌన్ కారణంగా దరఖాస్తులు అప్లోడ్ ఆలస్యం అవుతుందని చెప్పారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. చివరి గడువు 30వ తేదీ ఆదివారం సెలవు రోజు కావడంతో మరింత ఇబ్బంది పడతారన్నారు. ప్రభుత్వ పెద్దలు స్పందించి ఇళ్ల స్థలాలకు, ఇళ్ల స్కీముల మంజూరుకు దరఖాస్తు గడువును పొడిగించాలని కోరారు.

పౌర హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరపల్లి మండలం ముసిడిపల్లి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం శనివారం విఆర్వో ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో జరిగినది. ముఖ్యఅతిథిగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కెవి రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలను అక్కడ సమస్యలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ సమస్య మెరుగుపరచాలని, ఎప్పుడో కట్టిన కాలనీ ఇల్లు వర్షానికి కారిపోతున్నాయని ఇంటిలో ఉండడానికి ఇబ్బంది పడుతున్నామని కొత్త ఇల్లు మంజూరు చేయాలని కోరారు. డి-ఫారం భూములు సమస్యలు ఉన్నాయన్నారు. ఎస్సీ కాలనీలో ఉన్న నిరుద్యోగ పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, సబ్సిడీ లోన్లు ఇవ్వాలని కోరారు. దీనిపై స్పందించిన డివిఎంసి మెంబర్ కెవి రమణ విషయాలన్నింటినీ మినిట్స్ బుక్స్ లో రాయించి, వచ్చే విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ జిల్లా మీటింగ్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముసిడిపల్లి ఎస్సీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

సబ్ జైల్‌ను సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి సీనియర్ సివిల్ జడ్జి పి.విజయ యలమంచిలి సబ్ జైలును శనివారం సందర్శించి జైలు పరిసరాలను పరిశీలించారు. రేషన్ సరిచూసి, మెనూ పాటిస్తున్నారా లేదా అడిగారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఖైదీలను అడిగారు. వారిపై ఉన్న కేసు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ వార్డర్ పి.సుబ్బారావు, ప్రిజన్ లీగల్ ఎయిడ్ లాయర్ పివి రమణ, పిఎల్ వాలంటీర్ ప్రసాద్, న్యాయ సిబ్బంది, జైలు సిబ్బంది పాల్గొన్నారు

ఇళ్ల కోసం దరఖాస్తులు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలో పిఎం అవాస్ యోజన, ఎన్‌టిఆర్ గృహ నిర్మాణ పథకం ఇళ్ల కోసం చివరి తేది 30 కావడంతో పలువురు సచివాలయం వద్ద శనివారం దరఖాస్తులు అందజేశారు. అధికార, ప్రతి పక్షం నాయకులు ప్రోత్సహించి దరఖాస్తులు చేయించారు. తాళ్ళపాలెం కూటమి నాయకులు ఉల్లింగల రమేష్, ఆంధ్ర ప్రసాద్ దగ్గరుండి సచివాలయం సిబ్బందికి దరఖాస్తులు అందజేశారు.

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేస్తున్న మహిళలు

ఆకలితో అలమటించిన కెజిబివి విద్యార్థినులు

- విచారణ చేపట్టిన ఎంఇఒ - ఆరా తీసిన ఎంపిడిఒ

విచారణ చేస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ కస్తూర్బా బాలికల పాఠశాలలో శుక్రవారం రాత్రి విద్యార్థినులు ఆకలితో అలమటించారు. ఈ విషయం జిల్లా అధికారులకు శనివారం ఉదయమే తెలిసింది. ఈ ఘటన వివరాలు.. సుమారు 400 మంది విద్యార్థినీలు కలిగిన స్థానిక కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం రాత్రి వంటలు చేయక పోవడంతో విద్యార్థినీలంతా పస్తులతో కాలం గడిపారు. ఈ విషయం శనివారం తెల్లవారితే ప్రచార మాధ్యమాలలో చక్కర్లు కొట్టడంతో జిల్లా అధికారులకు ఈ విషయం చేరింది. ఈ నేపథ్యంలో జిల్లా విద్యాశాఖాధికారి స్పందించి స్థానిక మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణను విచారణ అధికారిగా నియమించారు. రాత్రి విద్యార్థినీలకు ఎందుకు భోజనం పెట్టలేదో పూర్తి సమాచారం తనకు అందించాలంటూ ఆదేశించారు.

ఈ మేరకు విద్యాశాఖ అధికారి సత్యనారాయణ హుటాహుటిన కస్తూర్బా పాఠశాలకు చేరుకొని విచారణ ప్రారంభించారు. రాత్రి విద్యార్థినీలకు భోజనం పెట్టలేదన్న విషయం విచారణలో రుజువైంది. ఇందుకు గల కారణాలను వంట పనివార్లను, పాఠశాల ప్రత్యేకాధికారి సుధ తదితరులను ఎంఇఒ సత్యనారాయణ అడిగి తెలుసుకున్నారు. ఇదిలా ఉండగా విచారణ అధికారిగా వచ్చిన ఎంఇఒ సత్యనారాయణను వివరణ కోరగా శుక్రవారం రాత్రి విద్యార్థినీలకు భోజనం అందలేదన్న విషయం నిర్ధారణ అయిందని, అయితే ఎందుకు అందలేదనే విషయాన్ని ప్రత్యేకాధికారి సుధ, వంట పనివార్లను తదితరులను విచారిస్తున్నామన్నారు. వారందరి వివరణలను సేకరించిన తర్వాత పూర్తి నివేదికను జిల్లా విద్యాశాఖాధికారికి అందజేస్తామన్నారు.

కెజిబివిని సందర్శించిన ఎంపిడిఒ

గొలుగొండ:స్థానిక కస్తూర్బా బాలికల పాఠశాలను శనివారం ఎంపీడీఓ శ్రీనివాసరావు సందర్శించారు. గత రాత్రి 11 గంటల వరకు విద్యార్థినీలకు భోజనం పెట్టకపోవడంపై ఆయన ఆరా తీశారు. సమస్య వస్తే వెంటనే తెలియజేయాలని, అంతేకానీ ఇలా విద్యార్థినీలను పస్తులతో పెట్టడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ఇంత మంది పిల్లలకు భోజనం పెట్టకపోవడంపై మాజీ జెడ్పీటీసీ, మండల టీడీపీ అధ్యక్షులు చిటికెల తారకవేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి- నక్కపల్లి:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు.మండలంలో గొడిచెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో ఎంతో ఉత్సాహంతో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎంఈఓ నరేష్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రికెట్ పోటీల్లో 35 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారని తెలిపారు. డివిజనల్ పోటీలకు ఎంపికైన క్రికెట్ టీంకు కెప్టెన్‌గా గొడిచెర్ల హైస్కూల్ హెచ్ఎం సత్య కుమార్, వైస్ కెప్టెన్ గా ఉద్దండ పురం హెచ్ఎం నాగన్నదొర వ్యవహరించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 9న జరగనున్న డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలో ఆడతారని తెలియజేశారు.

చీడికాడ: క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయని మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు తెలిపారు. మండలంలో అప్పల రాజుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీలను మండల విద్యాశాఖ అధికారి బొంజుబాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 బివి రమణ, అప్పలరాజుపురం క్లస్టర్ కన్వీనర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీషు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చీడికాడలో పోటీలు ప్రారంభిస్తున్న ఎంఇఒ

పాయకరావుపేట :పట్టణంలోని జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఉపాధ్యాయుల పోటీలను నిర్వహించారు ఎంఈవో 1 గాంధీ, ఎంఈవో 2 రమేష్ బాబు మాట్లాడుతూ, పురుష టీచర్లకు క్రికెట్, మహిళా టీచర్లకు త్రో బాల్ ఆటలు నిర్వహిస్తున్నామన్నారు. మండల స్థాయిలో ఈనెల 29, 30న, డివిజన్ స్థాయిలో డిసెంబరు 13, 14, జిల్లాస్థాయిలో డిసెంబరు 20, 21, 22, రాష్ట్రస్థాయిలో జనవరి 2,3,4 తేదీలలోను జరుగుతాయన్నారు.

యలమంచిలి : ఉపాధ్యాయుల్లో క్రీడాశక్తిని పెంపొందించడానికి, సంతోషంగా గడపడానికి ప్రభుత్వ సూచనల మేరకు మండల స్థాయి పోటీలు శనివారం ప్రారంభినట్లు మండల విద్యాధికారులు సుసర్ల సూర్యక్రాశ్, అరుణకుమార్‌లు తెలిపారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు చెందిన మహిళా ఉపాధ్యాయులకు కొత్తపేట హైస్కూలు క్రీడా మైదానంలో త్రో బాల్ పోటీలు నిర్వహించి మండల స్థాయి టీమ్‌ను ఎంపిక చేశారు. అదే విధంగా ఆదివారం పురుష ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ పోటీలను ప్రధానోపాధ్యాయులు వై.వి.రమణ ప్రారంభించగా, మండల వ్యాయామ ఉపాధ్యాయుల కన్వీనర్ కుందూరు రాజు పోటీలు నిర్వహించి ఉత్తమ జట్టును ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినిలు అమరావతి, గౌరీదేవి, సూర్యకళ, రామలక్ష్మి, మల్లిక, విశాలాక్షి, దుర్గాభవాని, శిరీష తదితరులు పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న సిఐ కోటేశ్వరరావు

గంజాయి రవాణాపై డ్రోన్లతో నిఘా

ప్రజాశక్తి- రావికమతం: గంజాయి రవాణా, విక్రయాలు, మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలో ఎర్రబంద, కవగుంట, కోట్నాబిల్లి గ్రామాల్లో గంజాయి రవాణా కోసం ఉపయోగించే ప్రత్యామ్నాయ మార్గాలను డ్రోన్‌ల సహాయంతో శనివారం నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ, గంజాయిని పూర్తిగా నిర్మూలించడమే ధ్యేయంగా డ్రోన్‌ల సహాయంతో అన్ని ప్రాంతాలను, కొండ ప్రాంతాలను పూర్తిగా పరిశీలించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అక్రమంగా రవాణా చేసే వ్యక్తులు డ్రోనుకు చిక్కుకుంటారని తెలిపారు. తప్పుడు పనులను మానుకొని, మంచి మార్గాలను యువత ఎంచుకోవాలంటూ కోరారు. మాదకద్రవ్యాలు, గంజాయి రవాణా విక్రయాలు వంటివి పూర్తిగా మానుకోకుంటే కుటుంబంబాలు పూర్తిగా ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందన్నారు. ఒకసారి కేసు నమోదయితే జీవితాంతం కేసులు వెంటాడుతాయని, వీటిని అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావికమతం ఎస్ఐ రఘువర్మ పాల్గొన్నారు.

పంచాయతీ భవనం పనుల పరిశీలన

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలో యమ్. కృష్ణాపురం గ్రామానికి ఇటీవల పంచాయతీ భవనం నిర్మాణం నిమిత్తం 32 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి.ఈ మేరకు భవన నిర్మాణ పనులను శనివారం ఎంపీడీవో కొంకి అప్పారావు, పంచాయతీరాజ్ డిఈ ఎం అర్జున, జెఈఈ శ్రీనివాసరావులు, సర్పంచ్ వడ్డాది చారిమతిదేవి (గణేష్) పరిశీలించారు. భవనంలో నాణ్యత లోపించకుండా పనులు నిర్వహించాలని కాంట్రాక్టర్ పండా సురేష్‌కు సూచించారు.

పరిశీలిస్తున్న ఎంపిడిఒ

వివాహితులకు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలి : వైసిపి

ప్రజాశక్తి -నక్కపల్లి:వైజాగ్ -చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా మండలంలో చేపట్టిన భూసేకరణలో నివాస గృహాలు కోల్పోయిన కుటుంబాల్లో వివాహమైన మహిళలకు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని వైసిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. నక్కపల్లిలో వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపన కోసం భూసేకరణ చేపట్టిన సందర్భంలో ఆనాటి అధికారులు గ్రామసభలు నిర్వహించి ఆర్ఆర్ ప్యాకేజీ వివాహమైన మహిళలకు కూడా వర్తింపచేస్తామని హామీ ఇచ్చారన్నారు. నేడు ప్యాకేజీ చెల్లించకపోవడంతో వివాహితులు ఆందోళన చెందుతున్నారన్నారు. వివాహమైన ఆడపిల్లల తో పాటు , మేజర్లైన మనవడు, మనవరాళ్లకు కూడా ఆర్ఆర్ ప్యాకేజీ వర్తింప చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటికే అనేకసార్లు వివాహితులు ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేసినప్పటికీ, నేటికీ న్యాయం జరగలేదన్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. అర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు, వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వివిధ వృత్తిదారులకు న్యాయం చేయాలన్నారు. ఇతర ప్రాంతాల నుండి వ్యక్తులను తీసుకొచ్చి స్టీల్ ప్లాంట్ పనులు చేపడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ పనుల్లో స్థానిక ప్రజానీకానికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగా ఈశ్వరరావు, చందనాడ ఎంపీటీసీ సభ్యులు గంటా తిరుపతిరావు, నాయకులు తళ్ల భార్గవ్, సూర కాసుల గోవింద్, పిక్కి తాతీలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామకృష్ణ

మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వ్యాపార రంగంపై ప్రణాళిక

ప్రజాశక్తి- నక్కపల్లి:వ్యాపార రంగంలో మహిళలు రాణించాలంటే ముందుగా వ్యాపార ప్రణాళికను రూపొందించు కోవాలని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ కె.శ్రీనివాసరావు సూచించారు. నక్కపల్లిలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో శనివారం హక్దర్శక్ ఎంపవర్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో (డిబిఎస్) ఫౌండేషన్ సహకారంతో స్వయం సహాయక గ్రూప్ మహిళలకు ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ పై శిక్షణ ఇచ్చారు. అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకుని, స్వయం ఉపాధి పొందాలన్నారు. శిక్షణ ద్వారా వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందించుకొని వ్యాపార రంగంలో రాణించాలన్నారు. రోలుగుంట మండలం సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, హక్దర్శక్ కోఆర్డినేటర్ నాగరాజు మాట్లాడుతూ, వ్యాపారం చేసే మహిళలు ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలు విక్రయించే వ్యాపారులు ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికెట్ పొందాలన్నారు. వ్యాపారులకు ప్రభుత్వ అందించే పథకాలు, బ్యాంకు రుణాలపై అవగాహన కల్పించారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ మండల జనసేన పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణదేవిపేట ఉప సర్పంచ్ దుంపలపూడి సహ దేవుడు 40 మంది నిరుపేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కృష్ణదేవిపేట గ్రామ ంలో నిరుపేద వృద్ధులను గుర్తించి దుప్పట్లు అంద జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వత్తల నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాతాళ శివ, యర్రా ప్రసాద్, దుంపల పూడి అజయ్, నాగేశ్వరరావు, పెద్దాడ నాగు, కుమార్ , ఏనుగుల నాగేంద్ర, జన సైనికులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నేతలు

ప్రదర్శన చేపడుతున్న విద్యార్థులు

ఆకట్టుకున్న ఫుడ్ ఫెస్టివల్

ప్రజాశక్తి-రోలుగుంట:రోలుగుంట కేజీబీవీలో శనివారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. వృత్తి కోర్సుల కోఆర్డినేటర్ రమేష్, సుధాకర్ హాజరై విద్యార్థులకు నైపుణ్యాల అభివృద్ధిపై వివరించారు. ప్రత్యేకాధికారి వెంకట తులసి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వివిధ వంటకాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ముగిసిన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు

ప్రజాశక్తి -మాడుగుల:మాడుగుల గణేష్ కాలనిలో ప్రారంభమైన గౌరీ పరమేశ్వరుల ఉత్సవాలు శనివారంతో ముగిసాయి. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకములు అర్చనలు నిర్వహించారు. మధ్యాహ్నం గ్రామ ప్రజల ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

సురేష్‌కుమార్‌ని సత్కరిస్తున్న ఎల్‌ఐసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రతాప్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ స్వర్ణలత

ఎల్ఐసి సురేష్‌కుమార్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి -మాడుగుల:2024 -25 ఏడాదికి సంబంధించి మిషన్ ఎక్సెంట్ అబ్రాడ్ టూర్‌కి భారత దేశంలో చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్స్ 86 మంది సభ్యులు ఎంపికయ్యారు. ఇందులో అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామం ఎల్ఐసి సంస్థలో పనిచేస్తున్న క్లియ ప్లాటినమ్ బ్రిడ్జ్ పాలకుర్తి సురేష్ కుమార్ (ఎల్ఐసి సురేష్) విశాఖపట్నం డివిజన్లో అర్హత సాధించారు. ఆయనని శనివారం వియత్నం దేశంలో హాయ్ చి మిన్‌హ్‌ నగరంలో లగ్జరీ రెసిడెన్షియల్‌లో ఎల్.ఐ.సి.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రతాప్, ఎల్ఐసి ముంబై సెంటర్ ఆఫీస్ క్లియ డిపార్ట్మెంట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ స్వర్ణలత చేతుల మీదుగా పాలకుర్తి సురేష్ కుమార్‌కు సాలువ కప్పి సన్మానం చేసారు. మారుమూల గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎల్ఐసి సురేష్ కుమార్ దేశ విదేశాలలో అత్యుత్తమమైన స్థానంలో నిలిచి పేరు ప్రఖ్యాతలు సాధించడంపై పలువురు గ్రామ పెద్దలు, సహచర ఎల్ఐసి మిత్రులు అభినందనలు తెలిపారు.

ఉత్సాహంగా ఎన్‌సిసి డే వేడుకలు

ప్రజాశక్తి -పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్థానిక స్పేస్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో ఎన్.సి.సి డే ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా 18వ ఆంధ్రా బెటాలియన్

విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు

ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్ మేజర్ మొహమ్మద్ ఆసిఫ్ హాజరై ఎన్.సి.సి కేడెట్ల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్.సి.సి విద్యార్థులకు పూర్తి స్థాయి క్రమశిక్షణ ఉంటుందన్నారు. విద్యార్థులు లక్ష్యం చేరేవరకూ విశ్రమించకూడదని, ఐక్యత, క్రమశిక్షణ తమ ఊపిరిగా భావించి దేశ రక్షణ, సమగ్రతకు తమ వంతు సహకారం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్సీసీ కేడెట్లు చేసిన కవాతు, విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ఎన్.సి.సి నుండి అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణా రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భానుమూర్తి పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-యస్.రాయవరం:ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో ఎస్.రాయవరంలో స్పెషల్ యాక్టివిటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు గ్రామస్తులతో మాట్లాడుతూ, గ్రామంలో ప్రతి ఒక్కరూ కూడా హెచ్. ఐ.వి స్థితిపై అవగాహన కలిగి తెలుసుకోవాలన్నారు. గ్రామాలలో ఉన్న హెచ్.ఐ. వి వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత చూపరాదని సూచించారు. ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ స్కీం ప్రోగ్రాం సూపర్వైజర్ డి.రమణ, ఎంఎల్‌హెచ్‌పి వై.అనూష, ఏఎన్ఎం ఎం.ఆశ, ఆశా కార్యకర్తలు, లింక్ వర్కర్స్ షేక్ నజీమా, అప్పలనర్స పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

నిర్వాసితులకు గృహాల పరిహారం పెంచాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అప్పలరాజు

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలో పంచాయితీ తమ్మయ్యపేటలో గృహాలకు రీ సర్వే చేసి, వెంటనే నష్టపరిహారం పెంచి చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్ డిమాండ్ చేశారు. శనివారం గ్రామంలో పర్యటించి గృహాలను పరిశీలించారు. నిర్వాసితులు తమ సమస్యను అప్పలరాజు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా సేకరించిన భూసేకరణలో నివాస గృహాలు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. తొలగించనున్న ఇల్లులకు సంబంధించి అధికారులు అశాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి, పరిహారం తక్కువగా చెల్లించారన్నారు. దీంతో నిర్వాసితులు నష్టపోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి, నివాస గృహాలకు రీ సర్వే చేపట్టి, ఇంటి నిర్మాణ సామాగ్రి ధరలను పరిగణనలోకి తీసుకొని పరిహారం పెంచి నిర్వాసితులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



నిర్వాసితులతో కలిసి మాట్లాడుతున్న అప్పలరాజు

నిర్వాసితులు కె.నాగేశ్వరరావు, కె.చిన్నబ్బాయి, కె.సుబ్బారావు, కె.సత్యనారాయణ, కె.లక్ష్మి, ఎం.సూరిబాబు,వై.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఎఒబిలో ముమ్మరంగా తనిఖీలు

ప్రజాశక్తి -సీలేరు : మావోయిస్టు పార్టీ ఈనెల 30న భారత్ బంద్‌కి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా శనివారం ముమ్మరంగా తనిఖీలు చేశారు. అణువణువునా గాలింపు చర్యలు చేపట్టారు. సరిహద్దు గ్రామాల్లో కేంద్ర పోలీసు బలగాలని మోహరించి మావోయిస్టుల ఆచూకీ కోసం విస్తృతంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. శనివారం అధిక సంఖ్యలో పోలీసులు గ్రామాల్లో ఆపరేషన్ కొనసాగిస్తుండడంతో గిరిజన గ్రామాల్లో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. కేంద్ర బలగాలు స్పెషల్ పార్టీ పోలీసు బలగాలు అధిక సంఖ్యలో సరిహద్దుల్లో మోహరించి గాలింపు చర్యలు చేపడుతున్నారు. పోలీస్ ఔట్ పోస్టులకు భద్రత కట్టు దిట్టం చేశారు. జీకే వీధి మండలం మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా ఆపరేషన్ కొనసాగిస్తున్నారు. దీంతో ఆంధ్ర ఒరిస్సా సరిహద్దుల్లో గిరిజనులలో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని భయంతో వణుకుతున్నారు. జీకే వీధి మండలం సీలేరులో ఎస్సై యు. శీను ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ప్రధాన కుడళ్ళలో సిఆర్పీఎఫ్ బలగాలని మోహరించి తనిఖీలు చేపట్టారు. సరిహద్దు నుంచి వచ్చే పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

ఆర్టీసీ బస్సులు రద్దు

శనివారం రాత్రి నుంచి ఆదివారం రాత్రి వరకు పగటిపూట, నైట్ సర్వీసులు రద్దు చేస్తున్నట్లు విశాఖ డిపో మేనేజర్ మాధురి ప్రకటించారు.

ల్యాబ్ సీజ్‌పై హోం మంత్రికి సంబంధం లేదు

- టిడిపి మహిళా నేతలు

ప్రజాశక్తి -నక్కపల్లి:అడ్డు రోడ్డులో జ్యోతి లేబరేటరిని అధికారులు సీజ్ చేశారని, హెూంమంత్రి వంగలపూడి అనితకు ఎటువంటి సంబంధం లేదని టిడిపి మహిళా నేతలు స్పష్టం చేశారు. నక్కపల్లిలోని పార్టీ కార్యాలయంలో శనివారం మహిళా నేతలు మాట్లాడారు. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత పై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసిన దాట్ల ఉమాదేవి ప్రవర్తనను తీవ్రంగా ఖండిస్తున్నామని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు రమాకుమారి అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ల్యాబ్‌పై అధికారులు చర్యలు తీసుకుని సీజ్ చేయడం జరిగిందన్నారు. హెూంమంత్రి అనిత పై కక్షసాధింపు మాటలు సరికాదన్నారు. యస్ రాయవరం మండలం టిడిపి మహిళా అధ్యక్షురాలు నాగలక్ష్మి మాట్లాడుతూ, జ్యోతి ల్యాబ్‌ను హెూం మంత్రి అనిత సీజ్ చేయించారని చెప్పడానికి ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. హెూం మంత్రిపై కొంతమంది వైసిపి నేతలు ఓర్చుకోలేక ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి 4వ వార్డు పరిధి కాపులుప్పాడ 33 కెవి సబ్‌స్టేషన్ పరిధి 11 కెవి గ్రే హౌండ్స్ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ బి.సింహాచలం నాయుడు తెలిపారు. చినమంగమారిపేట, తిమ్మాపురం, గొల్లల తిమ్మాపురం, గ్రే హౌండ్స్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

టేబుల్ టెన్నిస్ టీమ్ సెలక్షన్ ట్రయల్స్

ప్రజాశక్తి-ఆనందపురం : జెఎన్‌టియు -జివి యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ ఇంటర్-కొలీజియేట్ కమ్ టీమ్ సెలక్షన్ ట్రయల్స్‌ను ఎన్ఎస్ఆర్ఐటి కళాశాల వేదికగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిఎంఆ డాక్టర్ పి.సుబ్బరాజు, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.కృష్ణంనాయుడు, యూనివర్సిటీ అబ్జర్వర్ డాక్టర్ జిసిహెచ్ఎస్ఎన్.రాజు, సెలక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ బి.అరుణ్‌కుమార్, కెవి.మురళీమోహన్ పాత్రో తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయటానికి ఇలాంటి స్పోర్ట్స్ ఫెస్టివల్స్ ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డిల్లేశ్వరరావు, డిపార్ట్మెంట్ టీమ్‌ను వారు అభినందించారు. సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ, విజేతలకు అతిథుల ద్వారా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ ఎన్.ప్రసాదరాజు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.శంభు ప్రసాద్, సిఎంఆ పివిఎస్.రాజు పాల్గొన్నారు.

ప్రజా ఫిర్యాదులపై విచారణ

ప్రజాశక్తి-రావికమతం:స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో శనివారం మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదులపై విచారణ నిర్వహించారు. వివిధ సమస్యలపై ఇరుపక్షాలను రప్పించి వారి సమక్షంలో తక్షణ పరిష్కార చర్యలు చేపట్టడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి సుజాత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామస్థుల నుండి వచ్చిన భూ వివాదాలు, కుటుంబ విభేదాలు, పరిపాలనా సమస్యలపై అధికారులు వాదనలు విని, అవసరమైన దిశానిర్దేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు.ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగానే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రతి చిన్న విషయంపై జిల్లా స్థాయి వరకు వెళ్ళనవసరం లేదని, గ్రామ, మండల స్థాయిలోనే ఫిర్యాదులకు పరిష్కారం చూపడం జరుగుతుందని ఆమె తెలిపారు. గ్రామ, మండల స్థాయిలో పరిష్కారం కానీ తరువాత జిల్లా స్థాయి వరకు వెళ్లవచ్చని, ఇందుకు అభ్యంతరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో మహేష్, ఎస్సై రఘువర్మ, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

విచారణ చేపడుతున్న మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత

మానసిక వైద్యులు ఎన్.ఎన్.రాజుకు అరుదైన గౌరవం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : భారత ప్రైవేట్ మానసిక వైద్యుల సంఘం ఉపాధ్యక్షునిగా విశాఖ నగరానికి చెందిన ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఎన్.ఎన్.రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో శుక్రవారం జరిగిన సర్వ సభ్య సమావేశం దీనికి వేదికైంది. డాక్టర్ రాజు రెండేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. డాక్టర్ రాజు అఖిల భారత కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా ఇప్పటికే సేవలు అందించారు. ప్రభుత్వ మానసిక వైద్యశాల పూర్వ నిర్దేశకునిగా ఉన్నారు. ప్రైవేటు రంగంలో ఉన్న మానసిక వైద్యుల సమస్యలను పరిష్కరించే దిశగా తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పుకొచ్చారు.

పాఠశాలలో ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-బుచ్చయ్య పేట: మండలంలో గల సీత య్యపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారి గీత పర్సనలైజ్డ్ ఎడాప్టివ్ లెర్నింగ్ లాబ్ ను శనివారం ప్రారంభించారు. పి ఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థులు అభ్యసన సామర్థ్యాలు మెరుగు పరుచుటకు ల్యాబ్లు ఉపయోగ పడతాయన్నారు. ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను ప్రారంభించారు.ఎంఈఓ 2 కాశి, ఇన్చార్జి హెచ్ఎం సురేష్ పాల్గొన్నారు.

పౌరుల హక్కులపై అవగాహన

ప్రజాశక్తి-పాయకరావుపేట:మండలంలో శ్రీరాంపురం గ్రామంలో సివిల్ రైట్స్ డే కార్యక్ర మాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ మహేశ్వరావు పౌర హక్కుల ప్రాధాన్యతను వివరించారు.

కొండ చిలువను చూపుతున్న రైతు

కొండ చిలువ హతం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట: మండలంలో కేపీ అగ్రహారంలో శనివారం రాత్రి 30 అడుగుల భారీ కొండ చలవ ను గ్రామస్తులు హతమార్చారు. తురిబిల్లి వారి పాకల వద్ద రైతులు పొలాల నుండి వస్తుండగా కొండచిలువ ప్రత్యక్షమైంది. దీంతో వెంటనే స్థానికులకు తెలపగా వారి వెంటనే వచ్చి చంపారు.. సుమారు 30 అడుగుల వరకు ఉంటుందని స్థానికులు తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో శనివారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు అతిథులుగా పాఠశాల వైస్ చైర్మన్ ప్రొఫెసర్ రేవంత్ విశ్వనాథ, కరస్పాండెంట్ సుమా రేవంత్, ముఖ్య అతిథులుగా ఎన్ఎస్‌టిఎల్ సంచాలకులు భుజంగరావు హాజరయ్యారు. వీరికి పాఠశాల డిప్యూటీ అకాడమిక్ హెడ్.జయరాజ్, పాఠశాల హెచ్ఎం చిరంజీవి స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తయారుచేసిన సైన్స్, సోషల్, గణితం, ఇన్నర్నేషన్ టెక్నాలజీ విభాగాల ప్రదర్శనలను తిలకించారు.